మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
12-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 192
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శనివారం, తిథి : ఏకాదశి ఉ.06.31 వరకు, నక్షత్రం: మృగశిర, తె :06.02 వరకు, వర్జ్యం: మ.03.17-05.02 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.43-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.46 వరకు



హవాయి ద్వీపంలో కార్చిచ్చు బీభత్సం..

2

53కు చేరిన మృతులు, వెయ్యికిపైగా ఇండ్లు దగ్ధం

దేశానికి అన్నం పెడుతున్నాం

వ్యవసాయ ఉత్పత్తుల్లో రాష్ట్రానిదే మొదటిస్థానం

తొమ్మిదేళ్లలో ఐదు రకాల విప్లవాలు సాకారమయ్యాయి

తొలి ప్రాధాన్యం వ్యవసాయానిదే

ఎల్క్ట్రిక్ మొబిలిటీలో అగ్రగామిగా రాష్ట్రం

దేశంలో తొలి అగ్రికల్చర్ డేటా ఎక్సేంజ్ ప్రారంభించుకోవడం గర్వంగా ఉందని కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 11 (మనం న్యూస్): వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందని, దేశానికి తెలంగాణ అన్నం పెడుతోందని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కె.తారకరామారావు చెప్పారు. రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. దేశంలో రైతులకు బీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తమదేనని, రైతులకు ఉచిత విద్యుత్ కోసం నెలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ శంషాబాద్‌లోని నోవాటెల్‌లో దేశంలోనే తొలి అగ్రికల్చర్ డేటా ఎక్సేంజ్‌ను మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అగ్రికల్చర్ డేటా ఎక్సేంజ్ ప్రవేశపెట్టడం దేశ వ్యవసాయ చరిత్రలో కొత్త అధ్యాయమని.. అందుబాటులోకి వచ్చిన అగ్రికల్చరల్ డేటా మేనేజ్‌మెంట్ ఫ్రేమ్ వర్క్ (ఏడీఎంఎఫ్)తో పరిశ్రమలు, స్టార్టప్‌లు వ్యవసాయ

..మిగతా 2లో

ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

నిరవధికంగా వాయిదాపడ్డ ఉభయ సభలు

వర్షాకాల సమావేశాలను కుదిపేసిన 'మణిపూర్'..

అవిశ్వాసానికే 'సగం' సమయం!

అధీర్ రంజన్ సస్పెన్షన్ ఎత్తివేతకు విపక్షం డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు తెరపడింది. శుక్రవారం ఉభయ సభలు నిరవధిక వాయిదా పడ్డాయి. జులై 20 నుంచి ఆగస్టు 11 వరకు ఈ సమావేశాలు కొనసాగాయి. లోక్‌సభ నిరవధిక వాయిదాను స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. జూలై 20న ప్రారంభమైన లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో 17సార్లు సభ సమావేశమైందని, 44 గంటల 15 నిమిషాలు సభ పనిచేసిందని ఆయన వివరించారు. 20 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, 22 బిల్లులను సభ ఆమోదించినట్టు చెప్పారు. సభాకార్యక్రమాలు సజావుగా సాగేందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అన్ని పార్టీల నేతలు, ఎంపీలకు ఓం బిర్లా కృతజ్ఞతలు తెలిపారు. సభా కార్యక్రమాల్లో భాగంగా జూలై 26న కేంద్రంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని విపక్షాలు ప్రవేశపెట్టగా స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీనిపై మూడు రోజుల పాటు చర్చ జరిగింది. 60మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం మూజువాణి ఓటుతో అవి శ్వాస తీర్మానం వీగిపోయింది. తీర్మానంలో భాగంగా

..మిగతా 2లో

చంద్రుని వైపు దూసుకెళ్లిన రష్యా రాకెట్

ఐదు దశాబ్దాల తరువాత..

వాషింగ్టన్, ఆగస్టు 11 : అమెరికా తలదన్నేలా అంతరిక్ష ప్రయోగాలు చేసు రష్యా, 47 ఏళ్ల తర్వాత చంద్రుడి మీదకు మళ్లీ రాకెట్ ప్రయోగం చేపట్టింది. దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా 25' అనే స్పేస్‌క్రాఫ్ట్‌ను శుక్రవారం ఉదయం విజయవంతంగా ప్రయోగించింది. రష్యా కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2.00 గంటలకు వాస్టోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి ఈ రాకెట్ నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఐదు రోజుల్లో ఇది చంద్రుడి కక్ష్యలోకి చేరనుంది. అనంతరం, జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగేందుకు అనువైన ప్రదేశం కోసం కొన్ని రోజుల పాటు (3 లేదా 7 రోజులు) అన్వేషించిన అనంతరం చంద్రుడిపై దిగుతుంది.

విద్వేష ప్రసంగాలపై సుప్రీం సీరియస్

2

కేసుల పరిశీలనకు కమిటీ ఏర్పాటుకు ఆదేశం

సామాన్య ప్రజలను రెచ్చగొట్టే విధంగా విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం ఆమోదయోగ్యం కాదు : సుప్రీం

బ్రిటీష్ చట్టాలకు ప్రక్షాళన..

2

ఐపీసీ, సీఆర్‌పీసీ స్థానంలో పార్లమెంటరీ కమిటీకి కొత్త చట్టాలు

మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన హోంమంత్రి అమిత్‌షా

ప్రధాని తీరు హుందాగా లేదు

2

మణిపూర్ తగలబడిపోతుంటే నవ్వు ఎలా వచ్చింది?

ప్రధానిపై రాహుల్ ఆగ్రహం

కులవృత్తుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం

స్వరాష్ట్రంలో కులవృత్తులకు పెద్దపీట

దళితబంధు, బిసి బంధు, చేనేత బంధుతో ప్రజాసంక్షేమానికి కృషి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యం.. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలతో నేడు బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా మెరుగైన ఫలితాలు పొందుతున్నారు..

వివరాలు..3లో

గ్రూప్-2పై 14లోగా నిర్ణయం చెప్పండి..

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

లక్షల మంది ఎదురుచూసే అంశంలో జాప్యం కూడదన్న న్యాయమూర్తి

వాయిదా వేస్తే ఇప్పట్లో కష్టమే!

గ్రూప్-2 పరీక్షలపై టీఎస్పీఎస్సీ అంచనా

2 నెలల పాటు అందుబాటులో లేని ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలు

ఎన్నికల ప్రక్రియతో అధికారులు బిజీగా ఉండే అవకాశం

వివరాలు.. 2లో

కాంగ్రెస్ కూటమి ఒక దోపిడీ ముఠా

కాంగ్రెస్ గొడవ చేస్తుంటే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలి

పార్లమెంటులో ప్రజాసమస్యలు చర్చకు రాకుండా విపక్షాలు వ్యవహరించాయి

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 11 (మనం న్యూస్): కాంగ్రెస్ కూటమి ఒక దోపిడీ ముఠా అని బీజేపీ ఎంపీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. పార్లమెంటులో ప్రజాసమస్యలు చర్చకు రాకుండా విపక్షాలు

..మిగతా 2లో

మళ్లీ గోల్కొండ కోటలోనే పంద్రాగస్టు

జెండా ఎగురేయనున్న సీఎం కేసీఆర్

గోల్కొండలో స్వతంత్ర దినోత్స ఏర్పాట్లను సమీక్షించిన డీజీపీ అంజనీ కుమార్

పోలీసులు అక్కడ భారీ బందోబస్తు ఏర్పాట్లు

సుమారు 400 మంది పోలీసులు ఈ రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. కోటకు చుట్టూ ఐదు కిలోమీటర్ల పొడవునా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. కౌంటర్ ఇంటెలిజెన్స్, ఇంటిలిజెన్స్, ఆక్టోపస్, ఎస్‌బీ, సీఏఆర్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, సిఆర్పిఎఫ్, తెలంగాణ స్టేట్ పోలీస్, సిటీ సెక్యూరిటీ వింగ్ బృందాలు రెండు వారాలుగా భద్రతపై కసరత్తు చేస్తున్నాయి..

వివరాలు.. 2లో

కోనసీమను తల పించేలా పాలమూరు

హైదరాబాద్-అలంపూర్ వరకు పచ్చదనం

'పాలమూరు-రంగారెడ్డి' రిజర్వాయర్ పనులు పరిశీలన

పాలమూరు కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వివరాలు.. 11లో

మంచిమాట

ఏది మనకు అన్నం పెడుతుందో
దానిని దైవంగా భావించాలి,
ఏది మనకు నీడనిస్తుందో
దానిని కోవెలగా భావించాలి,
ఏది మనకు మంచిని
నేర్పిస్తుందో దానిని
నిరంతరం స్మరించుకోవాలి.

శుభోదయం

హవాయి ద్వీపంలో కార్చిచ్చు బీభత్సం..

లహైనా(అమెరికా), ఆగస్టు 11 : అమెరికాలోని హవాయి ద్వీపంలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది.. అగ్నికీలలకు బలమైన గాలులు తోడవడంతో అక్కడి మావీయ్ ద్వీపం అల్లకల్లోలంగా మారింది. వేయ్యికిపైగా ఇళ్లు మటంల్లో తగులబడ్డాయి. ఇప్పటివరకు 53 మంది ఈ మంటల బారినపడి మరణించారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్నికి బలమైన ఈదురుగాలి తోడవడంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటల వల్ల గురువారం నాటికి 36మంది మృతిచెందగా, తాజాగా మరో 17మంది చనిపోయారని అధికారులు తెలిపారు. కాగా, మంగళవారం రాత్రి నుంచి ఈ కార్చిచ్చు వ్యాపిస్తున్నట్లు మావీయ్ కౌంటీ వర్గాలు వెల్లడించారు. హవాయి సమీపంలో గంటకు 82 మైళ్ల వేగంతో, మావీయ్‌లో గంటకు 62 మైళ్ల వేగంతో గాలులు వీస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంటల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, చెట్లు, కార్లు, ఇతర వాహనాలు కాలి బూడిదైనట్లు చెప్పారు. దావాగ్ని చుట్టుముట్టిన పరిస్థితుల కారణంగా అధికారులు రోడ్లను మూసివేశారు. ఒక్క హైవే మాత్రమే అందుబాటులో ఉడటంతో.. ఆ మార్గం గుండా వేలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఈ కార్చిచ్చు ఎప్పటికి అదుపులోకి వస్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. అలాగే ఇవి ఎక్కడి వరకు వ్యాపిస్తాయో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది.

విద్వేష ప్రసంగాలపై సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : దేశంలోని పలు చోట్ల విద్వేష ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు కొరడా ఝుళిపించింది. ఈ కేసుల పరిశీలనకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఆదేశించింది. విద్వేష ప్రసంగాలపై ఉక్కుపాదం మోపేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలంటూ జర్నలిస్టు షహీన్ అబ్దుల్లా వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎన్‌వీ ఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది మతాల మధ్య పరస్పర సామరస్యం, స్నేహం ఉండాలి. ఇది అన్ని మతాల బాధ్యత. విద్వేష ప్రసంగాల సమస్య ఏమాత్రం మంచిది కాదు. ఇది ఎవరికీ ఆమోదయోగ్యం కూడా కాదని ధర్మాసనం తెలిపింది. కమిటీ ఏర్పాటుకు సంబంధించి ఆగస్టు 18వ తేదీలోగా తమకు సమాధానం ఇవ్వాలని కేంద్రం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజన్‌ను ఆదేశించింది. విద్వేష ప్రసంగాలకు సంబంధించిన వీడియాలు, ఇతర సమాచారాన్ని నోడల్ ఆఫీసర్లకు అందచేయాలని పిటిషనర్‌ను కూడా ధర్మాసం ఆదేశించింది. కమిటీ ఏర్పాటుకు పోలీస్ చీఫ్‌ను ఆదేశిస్తామని, వివిధ ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లకు అందిన విద్వేష ప్రసంగాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు. అనంతరం, తదుపరి విచారణను ఆగస్టు 18వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

బ్రిటీష్ చట్టాలకు ప్రక్షాళన..

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : బ్రిటిష్ ఇండియా సర్కారు 163 ఏళ్ల క్రితం రూపొందించిన భారత శిక్షాస్మృతికి ఇక కాలం చెల్లిపోనుంది. ఇండియన్ పీనల్ కోడ్‌ను తొలగించి కేంద్ర సర్కారు దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురాబోతున్నది. ఈ మేరకు ఓ బిల్లును రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అంతేగాక దానిపై సూక్ష్మ పరిశీలన కోసం బిల్లును పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను కూడా కేంద్రం తొలగించనుంది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో చేయబోయే కొత్త చట్టం కోసం 'ది భారతీయ న్యాయ సంహిత 2023' బిల్లును తీసుకొచ్చింది. అదేవిధంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఈ మూడు బిల్లులను హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వీటన్నింటిని సూక్ష్మ పరిశీలనకై పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపనున్నట్లు తెలిపారు. ఈ పాత కాలం నాటి చట్టాలు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కాపాడేవిగా, బలోపేతం చేసేవిగా ఉన్నాయని, అంతేగాక ఆ చట్టాల తుది లక్ష్యం శిక్షించడమే తప్ప న్యాయం చేయడం కాదని హోంమంత్రి పేర్కొన్నారు. అందుకే ఆ కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త చట్టాలు చేస్తున్నామన్నారు. కొత్త చట్టాల ద్వారా భారత పౌరులకు న్యాయం జరుగుతుందని, వారి హక్కులకు రక్షణ ఉంటుందని తెలిపారు.

ప్రధాని తీరు హుందాగా లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : మణిపూర్ తగలబడుతుంటే పార్లమెంటులో ప్రధాని నవ్వుతూ జోకులేసుకున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఇంతకటంటే దౌర్భాగ్యం ఉంటుందా అని ప్రశ్నించారు. ప్రధానిగా ఉన్న వ్యక్తిచేసే పనేనా ఇది అన్నారు. మణిపూర్‌లో భరతమాతను హత్య చేశారని, వీళ్లు దోశద్రోహులే కానీ, దేశభక్తులు కాదని కేంద్రంలోని అధికార బీజేపీని అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో మీడియా సమావేశంలో మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. నెలలు తరబడి మణిపూర్ మండుతుంటే ఆ అంశంపై చర్చలో పాల్గొన్న ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని తప్పుపట్టారు. ప్రధాని హోదాకు ఇది తగదన్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో రాహుల్ మాట్లాడారు. గతరాత్రి పార్లమెంటులో ప్రధానమంత్రి 2 గంటల 13 నిమిషాలు మాట్లాడారు. చివర్లో మణిపూర్‌పై 2 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసురుతున్నారు. ఇది ఆయనకు తగదని మోదీని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్చార్చే ప్రయత్నం చేయలేదని చెప్పారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బీజేపీ తనను విమర్శించిందని అన్నారు. మణిపూర్‌పై అసలు చర్చలే జరగలేదని, కేవలం హింస మాత్రమే చోటచేసుకుందని ఆరోపించారు. హింసను మొదట అదుపు చేసి, ఆ తర్వాత దానికి చరమగీతం పాడాల్సి ఉంటుందన్నారు. ప్రధాని వద్ద ఇందుకు అవసరమైన అన్ని అస్త్రాలు ఉన్నప్పటికీ ఆయన వాటిని వాడలేదని, చేసిందేమీ లేకపోగా నవ్వులు చిందిస్తున్నారని తప్పుపట్టారు. మీడియాను వాళ్లు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారనే విషయం తనకు తెలుసునని, రాజ్యసభ, లోక్‌సభ టీవీని తమ అదుపులో పెట్టుకున్నారని, అయినప్పటికీ తాను తన పని తాను చేసుకుంటూ పోతానని చెప్పారు. భరతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని, భరత మాత పరిరక్షణకు కట్టుబడి ఉంటానని రాహుల్ మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

దేశానికి అన్నం పెడుతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

డేటాను సమర్థవంతంగా ఉపయోగించుకొని రైతులకు ప్రయోజనకారిగా ఉండాలని పిలుపునిచ్చారు. అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించి రైతులు పంటల ఎంపిక, పంట వేసే సమయం, మెరుగైన ధరలను అందించే మార్కెట్లను ఎంచుకోవడం, వాతావరణం, ప్రస్తుత తెగు ళ్ల పరిస్థితులను తెలుసుకొని రైతులకు మేలు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో ఐదు రకాల విప్లవాలు

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే నాటికి వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల్లో తెలంగాణ 24వ స్థానంలో, ధాన్యం ఉత్పత్తిలో 15వ స్థానంలో ఉండేద ని.. ఇప్పుడు ఏకంగా దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో ఐదు విప్లవాలు సాకారమయ్యాయని కేటీఆర్ చెప్పారు. 'అత్యధిక వరి ఉత్పత్తి ద్వారా 'గ్రీన్ రెవల్యూషన్' సాధ్యమైంది. మత్స్య సంపద ఉత్పత్తిలోనూ మొద టిస్థానంలో ఉన్నాం. తద్వారా 'బ్లూ రెవల్యూషన్' సాధ్యమైంది. పాడి రైతులకు మెరుగైన ప్రోత్సాహకాలు అందించడం ద్వారా 'వైట్ రెవల్యూషన్' సాధ్యమైంది. కుర్మ.యాదవ కుటుంబాలకు గొర్రెలు పంపి ణీతో మాంసాహార ఉత్పత్తి పెరిగి.. 'పింక్ రెవల్యూషన్' సాకారమైంది. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా ఆయిల్పామ్ రైతులకు తెలం గాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. దీనిద్వారా 'ఎల్లో రెవల్యూషన్' సాధ్యమవుతుంది..' అని పేర్కొన్నారు.

ఎలక్ట్రిక్ మొబిలిటీలో అగ్రగామిగా రాష్ట్రం: కేటీఆర్

శంషాబాద్: ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని.. పరిశోధన, డిజైనింగ్ రంగాల్లో హైదరాబాద్ ముందజలో ఉందని మంత్రి కేటీఆర్ చెప్పారు. శుక్రవారం జీఎంఆర్ ఏరోసిటీలో అమరరాజా కంపెనీకి చెందిన ఈ-పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌కు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం నోవాటెల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. అమరరాజా పరిశోధన కేంద్రం 'విద్యుత్ నిల్వ, ఎలక్ట్రిక్ మొబిలిటీ' రంగాల సుస్థిర వృద్ధికి బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణహిత సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పరిశ్రమలతో కలసి ముందుకు వెళుతోందని చెప్పారు. కాగా.. అభివృద్ధి చెందుతున్న ఇంధన నిల్వ అవసరాలను పరిష్కరించే దిశగా పాజిటివ్ ఎనర్జీల్యాబ్ పనిచేస్తుందని అమరరాజా సంస్థ చైర్మన్ గల్లా జయదేవ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలవడం యూపీఎస్సీ పరీక్షకన్నా కఠినం: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 11 (మనం న్యూస్): తెలంగాణ దేశంలోనే అత్యంత విజయవంతమైన రాష్ట్రం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. రాజకీయ నాయకత్వానికి చిత్తశుద్ధి, విజన్ ఉంటేనే ప్రగతి, పాలనలో విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. తెలంగాణ మోడల్ ఇవాళ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పంజాబ్లోని మొహాలీ ఐఎస్బీ క్యాంపస్‌లో 'అడ్వానస్డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ పాలసీ' కోర్సు ప్రారంభ సమావేశానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాలు అత్యంత సవాలుతో కూడుకున్నవి. ప్రభుత్వ పాలనకి వినూత్నమైన ఆలోచనా విధానాలు, పాలసీలు అత్యవసరం. రాష్ట్రాన్ని పాలించేవారికి విజన్, ప్రభుత్వ యంత్రాంగానికి స్ఫూర్తి కలిగించే శక్తి ఉంటేనే ఆ రాష్ట్రం గొప్పగా పనిచేస్తుంది. అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది. మౌలిక వసతులపై పెట్టే ప్రతి పైసా పెట్టుబడి భవిష్యత్తుకి భరోసాను ఇచ్చేదే. స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను అతి తక్కువ సమయంలో సాధించిన రాష్ట్రం తెలంగాణ. ప్రపంచంలోనే ఉత్పత్తి అయ్యే వ్యాక్సిన్లలో 50శాతం త్వరలో తెలంగాణ ఉత్పత్తి చేయబోతుంది.

రుణాల విషయంలో అనేక అపోహలు..

నాయకత్వం అంటే నిత్యం నేర్చుకోవడమే. రేపటి రోజు బాగుంటుందనే ఆశను ప్రజలకు అందించగలిగితే ప్రజలు మద్దతిస్తారు. అభివృద్ధి పనుల కోసం కూడా రుణాలు తీసుకోకుండా ఉండాలన్న పాతకాలపు ధోరణి వల్లే దేశం ప్రగతి పథంలో ముందుకు వెళ్లడంలో వెనకబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు.. రుణాలను భవిష్యత్తుకు పెట్టుబడిగా చూస్తుంటే భారతదేశంలో మాత్రం రుణాల విషయంలో అనేక అపోహలు ఉన్నాయి. దేశంలోని రాష్ట్రాల్లో అమలవుతున్న ఆదర్శ విధానాలను ఎప్పటికప్పుడు నేర్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత చొరవ చూపించాలి.

నిపుణులు రాజకీయాల్లోకి రావాలి..

విభజన రాజకీయాలు దేశంలో పెద్ద ఎత్తున ఉన్న ఈ తరుణంలో మంచి వాతావరణంలో రాజకీయ పార్టీల మధ్య చర్చలు ఉంటాయని ఆశించడం కొంత వాస్తవ దూరమే అవుతుంది. మతపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడటం భవిష్యత్తులో అన్ని ప్రభుత్వాలకు ఒక పెద్ద సవాలుగా మారబోతోంది. రాజకీయాలను వృత్తిగా ఎంచుకునే అంశం సవాళ్లతో కూడుకున్నది. విభిన్న రంగాల్లో అనుభవం కలిగిన నిపుణులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన నాకు తెలంగాణ ఉద్యమం వల్ల క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు అవకాశం లభించింది. ప్రజాక్షేత్రంలో ఎన్నికల్లో గెలవడం యూపీఎస్సీ పరీక్ష రాసిన దానికన్నా కఠినమైనది'' అని కేటీఆర్ అన్నారు.

మళ్లీ గోల్కొండ కోటలోనే పంద్రాగస్ట్

హైదరాబాద్, ఆగస్టు 11 (మనం న్యూస్): చారిత్రక గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడకలను ఘనంగా నిర్వహించనునున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శుక్రవారం డిజిపి అంజనీకుమార్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి ఆగష్టు 15న ఉదయం సికింద్రాబాద్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం, ఉదయం11 గంటలకు గోల్కొండ కోటలో జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని డీజీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ స్వాతి లక్రా, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ప్రోటోకాల్ డైరెక్టర్ అరవింద్ సింగ్, టూరిజం కార్పొరేషన్ ఎండి మనోహర్, టిఎస్ఐఐసి ఎండి నర్సింహారెడ్డి తదితరులు హాజరయ్యారు. సందర్శకులకోసం ప్రత్యేక ఎల్ఈడిల ఏర్పాటు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే వారు సభాప్రాంగణంలో ఎంత దూరంలో ఉన్నా కార్యక్రమాన్ని స్పష్టంగా వీక్షించేందుకు 14 పెద్ద ఎల్ఈడిలను ఏర్పాటు చేశామని సమాచార పౌర సంబందాల శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్ రెడ్డి తెలిపారు. కార్యక్రమ లైవ్ కవరేజ్ కోసం 10 కెమెరా యూనిట్‌లనుని, లైవ్ కవరేజ్ లింకింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకున్నామని వివరించారు. సభకు వచ్చిన ముఖ్య అతిధులు, అధికారులు, సందర్శకులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు డిజిపికి వివరించారు. హైదరాబాద్ జలమండలి ఆధ్వర్యంలో 1 లక్ష వాటర్ ప్యాకెట్‌లు, 25 వేల వాటర్ బాటిళ్లు ఏర్పాటు చేశామని జలమండలి ఎం.డీ దాన కిషోర్ వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలు అందించేందుకు సభా ప్రాంగణంలో 4 అంబులెన్సులు, గోల్కొండ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఒగ గదిని సిద్దంగా ఉంచామని వైద్యశాఖ అధికారులు తెలిపారు. 3 ఫైర్ ఇంజన్లు 6 బెస్ట్ బైక్స్, 4 ల్యాడర్లు ఏర్పాటు చేయనున్నామని ఫైర్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ప్రత్యేక జనరేటర్లు, వర్షం పడినా ఇబ్బందులు లేకుండా వ్వాటర్ ప్రూఫ్ షెడ్‌లను ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖ, రహదారులు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు తెలిపారు. ముఖ్యమంత్రికి దాదాపు 1200 మంది కళాకారులు స్వగతం పలుకుతారని సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ అన్నారు. గోల్కొండ కోట పరిసర ప్రాంతాలలో పార్కింగ్ వివరాలను డీజీపీ అడిగి తెలుసుకున్నారు. మొత్తం 1930 వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు చేశామని ట్రాఫిక్ అదనపు సిపి సుధీర్ బాబు తెలిపారు. మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఎంఎల్ఏలు, ఎంపిలకు, మీడియా వాహనాలకు సందర్శకులకు వేరు వేరుగా పార్కింగ్ స్థలాలు కేటాయించామన్నారు. జీహెచ్ ఎంసీ అధ్యర్యంలో శానిటేషన్ తదితర ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు.

ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

మణిపూర్ హింసతో సహా పలు అంశాలపై అధికార, విపక్ష సభ్యులు తమ వాదనలతో సభను హోరెత్తించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడం ఇది రెండో సారి. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక క్యాటగిరి హోదా కల్పించే విషయమై మోదీ ప్రభుత్వంపై తొలిసారి 2018లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, ఆ తీర్మానం వీగిపోయింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆద్యంతరసాభాసగా కొనసాగాయి. అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ ఉభయసభల్లోనూ ఎలాంటి ఫలవంతమైన చర్చ లేకుండానే పార్లమెంటు వరాకాల సమావేశాలు ముగిసిపోయాయి. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల అంశం ఉభయసభలను కుదిపేసింది. మణిపూర్ అంశం చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుపట్టడంతో.. ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. విపక్షాల ఆందోళనల నడుమే అధికార పక్షం కొన్ని బిల్లులకు ఏకపక్షంగా ఆమోదముద్ర వేయించుకుంది. ఆఖరి రోజైన శుక్రవారం లోక్‌సభలో కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నాయకుడు అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్‌పై రభస జరిగింది. రాజ్యసభలోనూ ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దాలపై సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని డిమాండ్‌లు వెల్లువెత్తాయి. శుక్రవారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే అధిర్ రంజన్ చౌదరిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల సభ్యులంతా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను ముందుగా 12 గంటల వరకు, ఆ తర్వాత 12.30 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం కూడా సభలో పరిస్థితి మారకపోవడంతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధిక వాయిదా వేశారు. ఇక రాజ్యసభలో కూడా ఎలాంటి పనికొచ్చే చర్చ లేకుండానే తుడిచిపెట్టుకుపోయింది. ఆఖరిరోజైన శుక్రవారం కూడా విపక్షాల నిరసనల నడుమే చైర్మన్ జగదీప్ ధన్‌కర్ రాజ్యసభను నిరవధిక వాయిదా వేశారు. కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌధరి సస్పెన్షన్‌పై పార్లమెంట్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అధీర్ సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ.. ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు ఆందోళన చేపట్టారు. లోక్ సభ ప్రారంభం కాగానే అధీర్ రంజన్ పై వేటును ఎత్తివేయాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే.. అధీర్ రంజన్ చౌధరి సస్పెన్షన్‌ను ప్రస్తావించారు. అధీర్‌ను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. 'అధీర్ సభలో 'నీరవ్ మోదీ' అని మాత్రమే అన్నారు. 'నీరవ్' అంటే శాంతి (హిందీలో నిశ్శబ్దం) అని అర్థం. అంతమాత్రానికే సస్పెండ్ చేస్తారా..? అతన్ని సస్పెండ్ చేయడం మంచిది కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యసభ చైర్మన్ కోరుతున్నాను అని ఖర్గే అన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో గురువారం కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌధరి ప్రధాని మోదీపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. బ్యాంకులకు వేల కోట్లు లూటీ చేసి పారిపోయిన నీరవ్ మోదీ గురించి అధీర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. వ్యాపారవేత్త నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోలేదని, కానీ ప్రధాని రూపంలో మౌనంగా ఉన్నట్లు అధీర్ ఆరోపించారు. దీంతో సభ నుంచి అధీర్‌ను సస్పెండ్ చేశారు.

గ్రూప్-2పై 14లోగా నిర్ణయం చెప్పండి..



హైదరాబాద్, ఆగస్టు 11 (మనం న్యూస్): రాష్ట్రంలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలన్న అభ్యర్థనపై 14వ తేదీలోగా నిర్ణయం తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-2 పరీక్ష వాయిదా వినతులపై నిర్ణయం తీసుకుంటా మని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) తెలపడంతో ఈ మేరకు అనుమతినిచ్చి ంది. 150 మందే పిటిషన్ వేశారు.. మిగతా అభ్యర్థులంతా గ్రూప్-2 నిర్వహణకు సిద్ధంగా ఉన్నారని కమిషన్ చెప్పడాన్ని తప్పుబట్టింది. లక్షల మంది కోర్టులో పిటిషన్ వేయలేరు కదా అని వ్యాఖ్యానించింది. నిర్ణయం వెల్లడించడానికి మరింత సమయం కావాలని తొలుత టీఎస్పీఎస్సీ కోరగా న్యాయస్థానం నిరాకరించింది. లక్షల మంది ఎదురుచూసే అంశంలో జాప్యం కూడదని చెప్పింది. విచారణను సోమ వారానికి వాయిదా వేసింది. గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ సీహెచ్ చంద్రశేఖర్‌తోపాటు 149 మంది హైకోర్టును ఆశ్ర యించారు. గురుకుల ఉపాధ్యాయ పరీక్ష, పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్.. తదితర 21 నియామక పరీక్షలు ఒకే నెలలో ఉన్న నేపథ్యంలో గ్రూప్-2 వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల తరపున న్యాయవాది బి.నర్సింగ్ దాఖలు చేసిన పిటిషన్ జస్టిస్ మాధవీ దేవి శుక్రవారం విచారణ చేపట్టారు. సీనియర్ న్యాయవాది ఆలూరి గిరిధర్రావు పిటిషనర్ల తరపున వాదనలు వినిపించారు. 'గ్రూప్-2.. ముఖ్యమైన పరీక్ష. సమర్థులనే తీసుకోవాల్సి ఉంది. దీని కోసం వారు పూర్తిగా సన్నద్ధం అయ్యేందుకు టీఎస్పీఎస్సీ అవకాశమివ్వాలి. హడావుడిగా పరీక్ష నిర్వహణ నియామక ఉద్దేశాన్ని దెబ్బతీస్తుంది. అది అభ్యర్థులకు, ప్రభుత్వానికి మంచిది కాదు..అని చెప్పారు.

ఇప్పటికే ఏర్పాట్లన్నీ చేశాం..: టీఎస్పీఎస్సీ తరపు న్యాయవాది రాంగోపాల్ వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-2 పరీక్షలకు దాదాపు 5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది. 1,500కు పైగా పరీక్ష కేంద్రాలు ఎంపిక చేసి, ఏర్పాట్లన్నీ పూర్తి చేశాం. ఆ రెండు రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు కూడా ప్రకటించాం. ఇప్పుడు వాయిదా వేయాలని కోరడం సమంజసం కాదు. 14వ తేదీలోగా దీనిపై నిర్ణయం వెల్లడిస్తాం.. అని నివేదించారు. దీంతో ధర్మాసనం విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

కాంగ్రెస్ కూటమి ఒక దోపిడీ ముఠా

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరించాయని, మణిపూర్ అంశంపై చర్చలు జరపాలని కాంగ్రెస్ గొడవ చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కాంగ్రెస్‌కు తోకపార్టీల్లా వ్యవహరిస్తున్నాయని ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీమాత్రమే ప్రత్యామ్నాయమని, ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాలు పొందడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ప్రధాని సమాధానం కోసం పట్టుబట్టిన విపక్షాల నేతలు ఆయన మాట్లాడుతుంటే లోక్‌సభ నుంచి ఎందుకు పారిపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు.

యోధుల త్యాగాలను స్మరించేలా విగ్రహాలు

ఎంఐఎం పార్టీ ఒత్తిడికి లోబడి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బత్తిని మొగిలయ్య గౌడ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర మరుగున పడేలా చేశాయని డాక్టర్ లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నెహ్రూ, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబాలవే చరిత్ర అన్నట్లు

కులవృత్తుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం

- స్వరాష్ట్రంలో కులవృత్తులకు పెద్దపీట
- దళితబంధు, బిసి బంధు, చేనేత బంధుతో ప్రజాసంక్షేమానికి కృషి
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు
- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

గజ్వేల్, ఆగస్టు 11, మనం న్యూస్: ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన కులవృత్తులను ప్రోత్సహించి, కులవృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఆర్థికాభివృద్ధిని అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని రాష్ట్ర ఆర్థిక , వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కులవృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా 351 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం రోజున మంత్రి హరీష్‌రావు జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జెపాటిల్, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యమని, గతంలో కూడా ఇచ్చేవారని, కానీ అది అప్పుగా ఇచ్చేవారన్నారు. నేడు సీఎం కేసీఆర్ ఎలాంటి ష్యూరిటీ, కాగితపు పత్రాలు లే

కుండానే నేరుగా అర్హులైన బ్ధిదారులందరికీ బిసి బంధు అమలు చేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలతో నేడు బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కులవృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాలతో ఏడు ప్రతి పల్లె స్వయం సమృద్ధి సాధించి పల్లెల ప్రగతికి పట్టుకొమ్మలనే నానుడిని నిజం చేస్తున్నాయన్నారు. మాంసం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1 స్థానంలో నిలిచిందన్నారు. బెస్త, ముదిరాజ్‌ల ఉపాధి కోసం చెరువుల్లో చేపలు పెంపకం ద్వారా మత్స్యశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసుతదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చేనేత మిత్ర పథకం ద్వారా సబ్సిడీ కల్పిస్తుందన్నారు. తెలంగాణకు పూర్వం కేవలం రాష్ట్రంలో 19 బిసి గురుకులాలు, 7580 విద్యార్థులుంటే నేడు 310 బిసి గురుకులాల్లో 2022-23 నుండి నేటి వరకు 119 జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. గత పాలకుల హయాంలో అందని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ అయ్యాక అన్ని వర్గాల ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ నుండి ప్రాతినిధ్యం వహించిన తర్వాత గజ్వేల్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. త్వరలో మరో వంద పడకల ఆసుపత్రిని గజ్వేల్‌లో ప్రారంభించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, స్థానిక ప్రజాప్రతినిదులు, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఎంపిటిసి అమరావతి, జెడ్పిటిసి పంగ మలేశం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు, ఆత్మ కమిటీ ఛైర్మన్ రంగారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణులకు బిసి బంధు అందించాలి

మిరుదొడ్డి, ఆగస్టు 11, మనం న్యూస్: దుబ్బాక నియోజక వర్గంలోని నాయిబ్రాహ్మణులకు బిసి బంధు త్వరగా అందివ్వాలని నాయిబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు యాదగిరి కోరారు. శుక్రవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వెనుకబడి ఉన్న నాయిబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గంలో బిసి బంధు ఇచ్చినప్పటికీ దుబ్బాక నియోజకవర్గంలో మాత్ర ఇప్పటి ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి మిరుదొడ్డి మండలంలో బిసి బంధు అందజేయాలన్నారు. బిసి బంధులో నాయిబ్రాహ్మణులకు మొదటి విడతలో అందించే విధంగా చొరవ తీసుకోవాలని ప్రజాప్రతినిధులను కోరారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది

- తెరాస జిల్లా నాయకులు సిద్ధి భూపతి గౌడ్

మిరుదొడ్డి, ఆగస్టు 11, మనం న్యూస్: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెరాస జిల్లా నాయకులు సిద్ధి భూపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్, రైతులతో కలిసి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భూపతి గౌడ్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు కూడవెల్లి వాగులోమల్లుపల్లి గ్రామ శివారులో చెక్‌డ్యామ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, రైతులకు సాగునీరు వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు వారి పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే తెరాస ప్రభుత్వంపై విమర్శలు చేసున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు భాస్కర్, నారా గౌడ్, బాలా గౌడ్, దుర్గయ్య, లచ్చయ్య, రాజయ్య, ఎల్లయ్య, నర్సింలు, చంద్రయ్య, మల్లేశం, అరుణ్, స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డికి వాసికి డాక్టరేట్

- అభినందించిన గ్రామస్తులు యువజన సంఘాల నాయకులు



మిరుదొడ్డి, ఆగస్టు 11, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన నేరెండ్ల బైరయ్యకులై - పై అఏ అంశంపై చేసిన పరిశోదనకు గాను భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా లభించింది. మిరుదొడ్డికి చెందిన నేరెండ్ల బైరయ్య ఇన్నోవేషన్ స్టడీ ఆన్ ది లైట్ బస్డ్ కమ్యూనికేషన్ సిస్టమ్ (లై-ఫై) రైట్ ఫిడెలిటీ (కాంతి ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థ)అనే అంశంపై చేసిన పరిశోదనకు గాను ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం హాపూర్ జిల్లాకు చెందిన పిలుకువ పట్టణంలోని మోనాడ్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందించారు. మిరుదొడ్డి గ్రామానికి చెందిన నేరెండ్ల ఆయద్య గౌడ్ లక్ష్మిల కుమారుడు నేరెండ్ల బైరయ్య డాక్టర్ సతీష్‌కుమార్ పర్యవేక్షణ్‌లో లైఫై అనే అంశాంపై అతి నీలలోహిత, పరారుణ స్పెక్ట్రమ్‌లపై అధిక వేగంతో డేటాను ప్రాచం చేయగల లైట్ కమ్యూనికేషన్ సిస్టమ్, డేటాను ప్రసారం చేయడానికి యాంటెన్నాలో విద్యుత్ ప్రేరేపించడానికి వైఫై రేడియో ఫ్రీక్వెన్సీ ఉపయోగిస్తుంది. అయితే లైఫై కాంతి తీవ్రత మాడ్యులేషన్‌ను ఉపయోగిస్తుంది. ఇలా తన పరిశోధన విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందాడు. ఈ సందర్భంగా నేరెండ్ల బైరయ్య సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. సి. హెచ్. ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్, భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డా. యం. మధు సూదన్‌లు కళాశాల అధ్యాపక బృందం, కుటుంబీకులు, తోటి మిత్రులు నేరెండ్ల బైరయ్యను అభినందిస్తున్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

జగిత్యాల, ఆగస్ట్ 11, (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని ఖిల్లా గడ్డలో మంగళవారం నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల భద్రత ఏర్పాట్లను ఎస్పీ భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖిల్లా ప్రాంతంలో తిరిగి ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, భద్రతా ఏర్పాట్ల విషయమై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించనున్న పోలీస్ పరేడ్ ను క్రమశిక్షణతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని ఆర్ఐని ఆదేశించారు. ఖిల్లాకి వివిఐపి, విఐపిలు, వివిధ శాఖల అధికారులు, స్కూల్ విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డిఎస్పీ వెంకట స్వామి, టౌన్ ఇన్స్‌పెక్టర్ నటేష్, ఆర్ఐ వేణు పాల్గొన్నారు.

లక్ష్మీరాజం హత్య ఘటనలో నిందితుల అరెస్టు

- సంచలనం సృష్టించి లావాదేవీలు జరపాలనే హత్యకు పాల్పడ్డారు
- జగిత్యాల ఎస్పీ భాస్కర్

కోరుట్ల, ఆగస్టు 11, (మనం న్యూస్): కోరుట్ల పట్టణంలో ఈ నెల 8వ తేదీన జరిగిన కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజం హత్య ఘటనలో తొమ్మిది మంది నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ హత్య కేసులో నిందితులుగా పేర్కొన్న వారిలో ఐదుగురు రౌడీ షీటర్లుండడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ విలేకరుల సమావేశంలో వారి వివరాలను వెల్లడించారు. ఆయన కథనం మేరకు పట్టణంలో ని ఒక ప్రముఖ వ్యక్తిని చంపడం ద్వారా సెటిల్మెంట్లు లావాదేవీలు చేసుకుంటూ సెటిల్ అవ్వాలన్న దుర్బుద్ధితో లక్ష్మీరాజం హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో విత్తనాల నాగరాజు ఆయన సోదరుడు త్రిమూర్తులు, పిల్లి సత్యనారాయణ, కాసుల వంశీ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అందరూ చూస్తుండగానే హత్య చేసి సంచలనం సృష్టించాలన్న ఆలోచనతో టీస్టాల్‌లో ఉన్న లక్ష్మీరాజంపై కత్తులతో దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. నాగరాజు ఆయన సోదరుడు త్రిమూర్తిలతో కూడిన ఎనిమిది మంది బృందం సెటిల్మెంట్లు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భయం కలిగించి అధిక డబ్బులు సంపాదిస్తూ సెటిల్ అవ్వాలన్న ఆలోచనతో లక్ష్మీరాజంను హత్య చేసినట్లు తెలిపారు. జులై 30వ తేదీ వంశీ ఇంటి పైన దావత్ చేసుకుని అదే రోజు లక్ష్మీరాజంను హత్య చేసేందుకు కుట్రపన్నారని వెల్లడించారు. లక్ష్మీరాజంను హత్య చేసేందుకు నరసింహ అనే వ్యక్తి ఆయన కదలికలను ఎప్పటికప్పుడు నాగరాజుకు చేరవేసేవాడని తెలిపారు. లక్ష్మీరాజం ను హత్య చేసి ఈ హత్య ఆయన సోదరుడైన పిల్లి సత్యనారాయణ, త్రిమూర్తులు హత్య చేశామని పోలీసుల ముందు లొంగిపోవాలని నాగరాజు పథకం పన్నిన ట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. ఇందుకు గాను కొంత భూమి తోపాటు లక్ష రూపాయలు నగదు ఇస్తానని వారిని ఒప్పించాడని తెలిపారు. అందుకు సహకరించిన వారికి కూడా తల ఒక లక్ష రూపాయలు నాగరాజు ఇస్తా నన్నాడని పేర్కొన్నారు. గతంలో ఆయన కరీంనగర్ లో విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహించి ఒక వ్యక్తిని హత్య చేసిన ఘటనలో సస్పెండ్ అయినట్లు వివరించారు. ప్రస్తుతం తిరిగి ఉద్యోగంలో చేరి, బయట సెటిల్మెంట్ లతో పాటు భూదందా కొనసాగించాలని నాగరాజు చేసిన ఆలోచనల్లో భాగంగానే ఈ హత్య జరిగిందని పేర్కొన్నారు. డిఎస్పీ నేతృత్వంలో ఇద్దరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లు ఐదుగురు సబ్ ఇన్స్‌పెక్టర్ల తో ఏడు బృందాలుగా ఏర్పడి నాలుగు గంటల్లోనే నిందితులను పట్టుకున్నామని పూర్తి విచారణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. మృతుని హత్యపై ఆయన బంధువుల్లో మరి కొంతమందిని విచారిస్తామని, ఈ కేసులో మరింత ప్రాథమిక సమాచారం సేకరించివలసిన అవసరం ఉందని భాస్కర్ స్పష్టం చేశారు. నిందితులు నిత్యం వాట్సాప్ కాల్ చేసేవారని దానికి సంబంధించిన టీం తో పూర్తి వివరాలు సేకరించి హత్య చేయడానికి గల సరైన కారణాలు వెల్లడించి వారిని చట్టప్రకారం కోర్టులో ప్రవేశపెడతామని పేర్కొన్నారు. నిందితుల్లో ఐదుగురు రౌడీషీటర్ లేనని ఎస్పీ భాస్కర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కారులో పారిపోతున్న విత్తనాల నాగరాజు, విశాల్, వంశీ, మధు, దీపక్ సిద్దు లను కోరుట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారని ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసు అతి తక్కువ సమయంలో వివరాలు సేకరించిన మెట్‌పల్లి డిఎస్పీ, కోరుట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్, మెట్పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి, మలాపూర్, పెగడపల్లి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లను సిబ్బందిని ఎస్పీ భాస్కర్ అభినందించారు. నిందితులు వాడిన ఒక కార్ తో పాటు మూడు మోటార్ సైకిళ్లు, ఎనిమిది సెల్ ఫోన్లు, ఐదు కత్తులు స్వాధీనపరుచుకున్నామన్నారు. ఈ ఘటనపై ప్రజల్లో చాలా పుకార్లు కలిగిస్తున్నారని ఎలాంటి పుకార్లు నమ్మవద్దని అనుమానితులుగా ఎవరు కనిపించిన పోలీసులకు సమాచారం అందివాలని ఎస్పీ భాస్కర్ సూచించారు.

హుజురాబాద్‌లో పోస్టల్ ఉద్యోగుల బైక్ ర్యాలీ

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 11, (మనం న్యూస్): హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలో పోస్టల్ ఉద్యోగుల ఆధ్వర్యంలోశుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సబ్ డివిజనల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జె. అనంత రామ్ మాట్లాడుతూ ఈనెల 12తో జాతీయ జెండాల విక్రయం పూర్తవుతున్నందున ప్రజలు తపాలా శాఖ ఆధ్వర్యంలో విక్రయించే జాతీయ పతాకాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ప్రధాన పోస్టల్ కార్యాలయం పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్ , పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అఖండ భారత సంకల్ప దివస్‌ను విజయవంతం చేయాలి

- గోరక్ష ప్రముఖ్ రాధాకృష్ణారెడ్డి

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 11, (మనం న్యూస్): అఖండ భారతావనిలో కోల్పోయిన భాగాన్ని తిరిగి సాధించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న అఖండ భారత సంకల్ప దివస్‌ను విజయవంతం చేయాలని గోరక్ష ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మండలంలోని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ప్రతి గ్రామంలో కాగడాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా కార్యదర్శి అదిమూలం విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెపు సుధాకర్ రావు, జిల్లా కో-కన్వీనర్ కన్నం శంకర్, జిల్లా గోరక్ష ప్రముఖ్ రావుల అనిల్ కుమార్, మండల అధ్యక్షులు కంకణాల రమేష్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి కనకం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక లాభం

- మంత్రి హరీష్‌రావు

గజ్వేల్, ఆగస్టు 11, మనం న్యూస్: ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలు వేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చని మంత్రి హరీష్‌రావు అన్నారు. గజ్వేల్ మండలం సిరిగిరిపల్లి గ్రామ సమీపంలో పదెకరాల విస్తీర్ణంలో అంతరపంటగా అరటి పంటను పండిస్తున్న లక్ష్మణ్ అనే రైతుకు చెందిన పామాయిల్ తోటను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ప్రజాప్రతినిధులు, ఉద్యానవనశాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పంటన వేసే విధానం, దాని ద్వారా పొందే ఆదాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతును అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయిల్‌పామ్‌తో 3 లేదా 4 సంవత్సరాల తర్వాత ఆదాయం వస్తుందని అపోహపడుతున్నారు కానీ పెట్టిన మొదటి సంవత్సరం నుండే అంతర పంట ద్వారా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటికే 10 ఎకరాలలో ఆయిల్‌పామ్ పంటల సాగు జరుగుతుందని, ఆయిల్‌పామ్ మొక్కలకు ఎరువులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. మొక్క నాటిన నుండి ఉద్యానవన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. నంగునూరు మండలం దర్గపల్లిలో కోతులు వరి నారును సైతం పీకేసి ఇబ్బంది పెడుతున్నాయని, కానీ ఆయిల్‌పామ్‌కు ఎలాంటి బెడద ఉండదన్నారు. పండించిన పంటను ఆయిల్‌ఫెడ్ వారే కొంటారన్నారు. నర్మెటలో ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ ద్వారా రూ. 300 కోట్లతో ఫ్యాక్టరీ నిర్మాణానికి టెండర్ పూర్తయిందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో మరో 10 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు పెట్టుకున్నామన్నారు. ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో పడి చత్తీస్‌ఘడ్ వాసి గల్లంతు

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 11 (మనం న్యూస్): హు జురాబాద్ పట్టణ శివారులో గాంధీ నగర్ సమీపంలోని ఎస్సా రెస్పీ ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తు పడి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రా నికి చెందిన వ్యక్తి గల్లంతయిన ఘటన శుక్రవారం చోటుచేసు కుంది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం భీమతార జిల్లా తనకహమియా గ్రా మానికి చెందిన నేతం దిలీప్ (45) భార్య పిల్లలతో కలిసి గత కొన్ని నెలల క్రితం హుజురాబాద్ కు జీవనోపాధి కోసం వచ్చా రు. గాంధీ నగర్‌లో ఉంటూ మేస్త్రి పని చేస్తూ కుటుంబాన్ని పో షించుకుంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బహిర్భూమికని వెళ్లిన దిలీప్ కాలువలోకి దిగగా ప్రమాదవశాత్తు కాలుజారి నీ టి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. ఆ సమయంలో అతని కుమారుడు రోషన్, భార్య ఉత్తర వెంట ఉండగా వారు చుట్టుప క్కల ఎవరూ లేకపోవడంతో కొద్ది దూరం వెళ్లి పలువురిని వెం ట తీసుకువచ్చే లోపే నీటిలో మునిగి గల్లంతయ్యాడు. అతనికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బ్లూ కో ల్ట్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాలువ వెంబడి రాత్రి వ రకు గాలించిన అతని ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని కాలువ వెంబడి గాలిస్తున్నట్లు హెడ్ కాని స్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

బాధితులకు బాసటగా కడియం శ్రీహరి

- మృతుల కుటుంబాల పరామర్శ ఆర్థిక సహాయం
- ఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లో నెంబర్ వన్
- నిరుపేద కుటుంబాలకు అండ
- అన్ని వర్గాల ప్రజలతో మమేకం

స్టేషన్గన్పూర్, ఆగస్టు 11, మనం న్యూస్ : రాష్ట్రంలోనే కడియం ఒక గుర్తింపు పొందిన నాయకుడు... ఆయన ఏ పార్టీలో ఉన్న ఏ పదవి వచ్చిన ఆ పదవికి వన్నెతెచ్చిన నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి హయాంలో 9 సంవత్సరాలు వరంగల్ జిల్లాలోని ఏకైక మంత్రిగా పనిచేసిన నాయకుడు ముఖ్య మంత్రులే కాదు కేంద్ర మంత్రులు చివరకు ప్రధాన మంత్రులు సైతం ఆయన విధానాల్ని మెచ్చుకున్న నాయకుడు పార్లమెంటులో సైతం తెలంగాణకే వన్నె తెచ్చి ఉపాధి హామీ కూలీలపై ఆయన ఇచ్చిన ప్రసంగంపై వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపీలను అబ్బుర పరిచాడు పార్లమెంటులో అందరి మన్ననలు పొందిన కడియం శ్రీహరి తెలంగాణ రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేశాడు విద్యాశాఖకే వన్నె తెచ్చాడు ఎమ్మెల్సీగా కొనసాగుతూ స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ప్రజలకు బాసటగా నిలుస్తూ నిరుపేదలకు అండగా మతుల కుటుంబాలకు చేయూత చివరకు చదువు కొన్న నిరుపేదల కుటుంబాలకు తనవంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాడు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో పనిచేశాడు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వరంగల్ జిల్లాలో ఏకైక మంత్రిగా కొనసాగిస్తూ అనేక మంత్రి పదవులు అందించారు ఆ పదవులకే ఉన్నది ఇచ్చాడు కడియం శ్రీహరి తెలంగాణ ఉద్యమంలో టిడిపికి రాజీనామా చేసిన ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరి అప్పటి మిత్రుడైన చంద్రశేఖర రావుకు అతి సన్నిహితుడైన.పార్లమెంటులో అడుగు పెట్టారు పార్లమెంటులో తెలంగాణ సత్తా ఏమిటో చూపించాడు అప్పుడున్న పరిస్థితులలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను తొలగించి అనతి కాలంలోనే తెలంగాణ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ ఉపముఖ్యమంత్రి పదవికి వన్నె తెచ్చి ఆయనేంటో నిరూపించుకున్నాడు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గము నుండి శాసనసభకు ఎన్నిక కాకపోయినప్పటికీ శాసనమండలి సభ్యునిగా అవకాశం వచ్చి నియోజకవర్గంలో ప్రతి మండలములో ప్రతి గ్రామములో తిరుగుతూ తనవంతు ఆర్థిక సహాయాన్ని ఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ప్రజా నాయకుడు కడియం శ్రీహరి అని ప్రజలే కాదు ప్రజా ప్రతినిధులు సైతం ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీలోనూ తెలంగాణ రాష్ట్ర సమితిలోనూ ఎంతోమంది నాయకులు వెన్నుపోటు పొడవాలని చూశారని. అదేవిధంగా పదవులు రాకుండా చేసిన నియోజకవర్గ ప్రజల వెన్నంటే ఉంటూ స్టేషన్గన్పూర్ నియోజకవర్గము నాకు రాజకీయ జన్మనిచ్చినదని రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గాన్ని ఎన్నడూ మరువపోనని పదేపదే పలు సభలలో కడియం శ్రీహరి చెప్పేవాడు వర్ధన్నపేటలో పుట్టి వరంగల్ రాజకీయాలలో కీలకపాత్ర పోషించి చివరకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గము నుండి ఎన్నికలలో పోటీ చేసి పదవులు చేపట్టిన ఆయన రానున్న శాసనసభ ఎన్నికలలో తప్పకుండా మళ్లీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గము నుండి పోటీ చేసి మరోసారి ఈ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సైతం కడియం శ్రీహరికి టికెట్ ఇచ్చి ఆయన గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. సీనియర్ పార్టీ నాయకులు మూడుసార్లు శివుని పల్లి ఎంపీటీసీగా కడియం శ్రీహరి ఆశీస్సులతో గెలుపొందిన భూర్లలతా శంకర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో కడియం శ్రీహరి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కినదని పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ అనేక గ్రామాలను తిరుగుతూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నా నాయకుడు కడియం శ్రీహరి అని తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆయనకు అవకాశం కల్పిస్తారని ఈ నియోజకవర్గ ప్రజలు ఆయనను గెలిపిస్తారని మాకు ఆ నమ్మకం ఉండదని ఆయన అన్నారు

వరద ప్రభావిత భూపాలపల్లి జిల్లా రెడ్‌క్రాస్ రివ్యూ మీటింగ్

- పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు

వరంగల్, ఆగస్టు 11, మనం న్యూస్ : హైదరాబాద్ రాజభవన్ లోని దర్బార్ హాల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డా తమిళిసై సౌందర్ రాజన్ అధ్యక్షతన వరద ప్రభావంగల భూపాలపల్లి జిల్లా రెడ్ క్రాస్ రివ్యూ మీటింగ్ జరిగింది. వరద ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు గురించి చర్చ జరిగింది. ఈ రివ్యూ మీటింగ్ లో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు పాల్గొనడం జరిగింది. సింగపూర్ పర్యటన ముగించుకొన్న ఈవి శ్రీనివాస్ రావు సింగపూర్ యొక్క ఐకాన్ మెర్లియన్ విగ్రహాన్ని గవర్నర్ కు అందించారు. ఈ రివ్యూ మీటింగ్ లో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా (ఐఏఎస్ రిటైర్డ్), తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సీఈఓ మదన్ మోహన్ రావు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఎం రమేష్, డాక్టర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి రెడ్ క్రాస్ టీం పాల్గొన్నారు.

టీఎస్ సీపీఎస్ఈయు తలపెట్టిన భారీ బహిరంగ సభకు తరలిరండి

- రాష్ట్ర సమన్వయకర్త వీరేశం

హసన్‌పర్తి, ఆగస్టు 11, మనం న్యూస్ : టీఎస్ సిపిఎస్ఇయు శనివారం హైదరాబాదులో తలపెట్టిన భారీ బహిరంగ సభకు తమ తమ కుటుంబ సభ్యులతో భారీగా తరలిరావాలని సిపిఎస్ ఈ యు రాష్ట్ర సమన్వయకర్త లెక్కల వీరేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1/ 2004 సంవత్సరం నుండి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలవుతున్న నూతన పెన్షన్ విధానమైన కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం సిపిఎస్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానంవల్ల 30 నుండి 35 సంవత్సరాలు ఉద్యోగం చేసి విరమణ పొందిన తర్వాత పెన్షన్ ఎంత వస్తుంది అనేది ప్రశ్నార్థకంగా మారి ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు కు భద్రత కరువైనందున సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులతో సహా మూడు లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు వారి వారి కుటుంబ సభ్యులతో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే అరూరిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన రేషన్ డీలర్లు

వరంగల్, ఆగస్టు 11, మనం న్యూస్ : రేషన్ డీలర్ల కమిషన్ పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల రేషన్ డీలర్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ని హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ డీలర్ల కమీషన్‌ను క్వింటాకు 70 రూపాయల నుంచి 140 రూపాయలకి పెంచడం హర్షణీయమని తెలిపారు. అలాగే డీలర్లకు 5 లక్షల బీమా, ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ రేషన్ డీలర్ల పక్షాన సీఎం కేసీఆర్‌కి ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్మెట్ట, ఆగస్టు 11, మనం న్యూస్ : మండలంలోని మల్కపేటకు చెందిన లకావత్ సక్రు 75 అనారోగ్యంతో శుక్రవారం మతి చెందాడు. కాగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనలతో జిల్లా కార్యదర్శులు గంగం నరసింహారెడ్డి భూక్య జయరాం మాజీ జడ్పిటిసి గాదెమోహన్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మతుని కుటుంబాన్ని పరామర్శించి రూపాయల 5000 ఆర్థిక సాయం అందజేశారు కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరామర్శించిన వారిలో ఉపసర్పంచ్ బాల్ సింగ్, సురేష్, నర్మెట్ట పట్టణ యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, రాములు, తిరుపతి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల నిరసన

కాటారం, ఆగస్టు 11, మనం న్యూస్ : కాటారం మండలంలోని దామెర కుంట టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్, జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో పాటు రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం లేదని పౌష్టికరమైన భోజనం అందించలేదని ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పి నిరసన కార్యక్రమం చేస్తున్న విద్యార్థినీలతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా నారాయణరెడ్డి హామీ ఇవ్వడంతో నిరసన విరమణ చేశారు.

కష్టపడి చదవాలి

నర్మెట్ట, ఆగస్టు 11, మనం న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యసాధన దిశగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని లయన్స్ క్లబ్ అభయ హనుమకొండ సెక్రటరీ వంగ వసంత రెడ్డి అన్నారు మండలంలోని వెల్దండ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం రూపాయలు 20,000 విలువ చేసే నోటు పుస్తకాలను ఒక్కొక్క విద్యార్థికి ఏడు చొప్పున సర్పంచ్ నర్రా వెంకటరమణారెడ్డితో కలిసి అందజేసిన ఆమె మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి దాతలు ముందుకు రావడం గర్వకారణం అని మరింత మంది సహకారం అందించాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎర్రి వెంకటరెడ్డి వంగ హేమంత్ రెడ్డి ఎస్ఎంసి చైర్మన్ పి లక్ష్మి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

కాటారం, ఆగస్టు 11, మనం న్యూస్ : కాటారం మండలంలోని మల్లారం నుండి గుండ్రాజ్ పల్లి వెళ్లే రోడ్డులో భారీ గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణం చేసే ఈ ప్రాంతంలో రోడ్డుపై గుంత ప్రమాదకరంగా ఉంచి ఉన్నది. అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని మల్లారం, గుండ్రాజ్ పల్లి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను మాత్రం చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భారీ గుంతకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధి బాటలో ధనలక్ష్మి గ్రామైక్య సంఘం

- ఏపీఎం కె నాగేశ్వరరావు

నర్మె, ఆగస్టు 11, మనం న్యూస్ : ధనలక్ష్మి గ్రామైక్య సంఘం అభివద్ధి బాటన నడుస్తూ ఆదర్శంగా నిలవడం సంతోషకరమని ఏపీఎంకే నాగేశ్వరరావు సిసి కవిత అన్నారు మండల కేంద్రంలోని సంఘాల భవనంలో 15వ వార్షికోత్సవం పురస్కరించుకొని అధ్యక్షురాలు గీత అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివద్ధి కోసం బ్యాంకు లింకేజీ తో ఒక్కొక్క సంఘానికి రూపాయలు 20 లక్షలు ఋణ సదుపాయం కల్పిస్తున్నదని సంఘాల సభ్యులు అవకాశం సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెందాలని మహిళలు అభివద్ధి సాధిస్తే వారి కుటుంబాలు సమాజం అభివద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు ఈ సందర్భంగా రూపాయలు 21880, ఎస్‌హెచ్‌జి రూపాయలు 228000, మండల సమాఖ్య ఋణ నిలువ రూపాయలు 664000, శ్రీనిధి ఋణ విలువ రూపాయలు 2962897, ఇతర అప్పులు రూపాయలు 15298, పావలా వడ్డీ 29,000, మొత్తంగా రూపాయలు 16 లక్షల 23 వేల లాభాల బాటలో సంఘం నడుస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కొన్ని అండాలు కార్యదర్శి తీగుళ్ల అండాలు కోశాధికారి గుర్రాల పద్మ విఓ ఏ గంగం లత, సహాయ కార్యదర్శి చింతకింది జయ 29 సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక దష్టి

వరంగల్, ఆగస్టు 11, మనం న్యూస్ : నిబద్ధతతో పని చేసే సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దష్టి సారిస్తానని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బార్బర్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వరంగల్ వారంతపు సెలవు మంజూరు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించే పోలీస్ సెలూన్ విభాగంలో నిరంతరం విధులు నిర్వహించే సిబ్బంది తమ వ్యక్తిగత పనులు నిర్వర్తించుకోవడానికి వారి కుటుంబ సభ్యులతో కొద్ది సమయాన్ని కేటాయించేందుకుగాను పోలీస్ సెలూన్లో విధులు నిర్వహించే సిబ్బందికి ప్రతి మంగళవారం రోజున వారంతపు సెలవుగా పోలీస్ కమిషనర్ ప్రకటించారు. తమ సంక్షేమాన్ని దష్టిలో వుంచుకొని గతంలో ఎన్నడులేని విధంగా తమకు వారంతపు సెలవు మంజూరు చేసినందుకు గాను పోలీస్ సెలూన్ సిబ్బంది వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పాగుచ్చాలను అందజేసి కతజ్ఞతలు తెలియజేసుకున్నారు. సెలూన్ నిర్వహణలో ఎలాంటి సమస్య ఉన్నా అధికారుల దష్టికి తీసుకరావాలని పోలీస్ కమిషనర్ సెలూన్ సిబ్బందికి సూచించారు. పోలీస్ కమిషనర్‌ను కలిసిన వారిలో జె శ్రీరాములు, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, మోహన్, సమ్మయ్య, యుగేందర్ ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అరూరి

ఐనవోలు, ఆగస్టు 11, మనం న్యూస్ : ఐనవోలు మండలం కక్కిరా లపల్లి గ్రామానికి చెందిన గాండ్ల వాణికి ముఖ్య మంత్రి సహాయ నిది ద్వారా మంజూరు అయిన 1 లక్ష రూపాయల చెక్కును బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ నేరుగా వారి గడపకు వెళ్లి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మదుమతి - రవీందర్ రావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ జైపాల్ యాదవ్,మండలం రైతుబంధు కోఆర్డినేటర్ సమ్మయ్య, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, స్తానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఐనవోలు మండలం రాంనగర్ - నందనం గ్రామాల పెద్ద దేవుని పండుగ, బోనాల వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాతీగా కలకోటపల్లి

టేకుమట్ల, ఆగస్టు 11, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కలికోటపల్లిని నూతన గ్రామ పంచాయతీగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందుకు కలికోటపల్లి నివాసులు ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రమణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

అరుణమ్మ అంత్యక్రియలో పాల్గొన్న నరసింహారెడ్డి

బషీరాబాద్, ఆగస్టు 11, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో మల్కన్ గిరి గ్రామంలో పగిడాల అరుణమ్మ భర్త బీరప్ప మృతి చెందినది. ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు రెడ్డి గారు వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి వాళ్ళ కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేసినాడు. అలాగే మృతురాలు ఇద్దరి పిల్లలకు ఆరో తరగతి 8వ తరగతి చదువుతుండ్రు వాళ్లకు ఎమ్మెల్యే గారితో మాట్లాడి గురుకుల్లో సిటిపిస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు

పరిగి, ఆగస్టు 11, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామ సర్పంచ్ పద్మమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికూర్ హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఉచిత హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేష్ రైతుబంధు మండల అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మలిశెట్టిపల్లి తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

కోటపల్లి, ఆగస్టు 11, (మనం న్యూస్): మండలంలోని మలి శెట్టిపల్లి తండాలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తెలిపారు. కమిటీ సభ్యులను నియమించడం జరిగింది కమిటీ సభ్యులు వివరాలు... అధ్యక్షులు మెగావత్ లక్ష్మణ్ నాయక్, హనుమ నాయక్, ప్రధాన కార్యదర్శి రాము నాయక్, కోశాధికారి రామావత్ ప్రేమ్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ జయరామ్ నాయక్, ఎస్ టి సెల్ అధ్యక్షులు సాయికుమార్ నాయక్, ఎస్ టి సెల్ వైస్ ప్రెసిడెంట్ చందర్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షులు దేవదాస్ నాయక్, మైల అధ్యక్షురాలు శాంతి భాయ్, ఉపాధ్యక్షురాలు ముత్యాలు భాయ్, పంచాయతీరాజ్ వైస్ ప్రెసిడెంట్ దేవులి బాయ్, కిసాన్ సెల్ తార్యా నాయక్, ఎస్టి సలహాదారులు మోహన్, రామ్ చందర్, రమేష్, నవీన్ తదితరులను కమిటీ మెంబ ర్లుగా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్య క్షులు నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిఆర్ఎస్ చేపడుతున్న పథకాలతో ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి బీసీ బందు దళిత బంధు అంటూ ప్రజలను బొంద పెట్టే పథకాలను తెచ్చి దొరల పాలన సాగిస్తున్న దొరను బొంద పెట్టి అధికారంలోకి కాంగ్రెస్ రాబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. పార్టీని అధికారంలోకి తెచ్చేం దుకు మనందరం ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు మహేశ్వర్ రెడ్డి, అక్బర్ రమేష్ నాయక్, రాము నాయక్, మైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

- ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతర పోరాటం
- ఉపాధ్యాయులు నాగప్ప, జైపాల్ రెడ్డి

తాండూర్, ఆగష్టు 11, మనం న్యూస్ : పీఆర్టియు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సభ్యత్వ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మండలంలోని అంతారం, అల్లాపూర్, సిరిగిరిపేట్, ఐనెల్లి, కోటబాస్పల్లి, మల్కాపూర్ గని, సంగెం కలాన్, కరణ్ కోట్ (బాలుర), ఎస్సీ కాలనీ కరణ్ కోట్ , చంద్రవంచ, చిట్టి ఘన పూర్, చెనిగేష్ పూర్ , కోనాపూర్, ఎల్మకన్న పాఠశాలలో పిఆర్టిఓ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తాండూరు మండల అధ్యక్షుడు ఊరడి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల పురుషోత్తం రెడ్డిలు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులు రాష్ట్ర పత్రికా సంపాదకులు బాకారం జయపాల్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ సభ్యుడు రామ్ నర్సింహ్మా రెడ్డి, సంఘం సీనియర్ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు నాగప్ప, జి. నర్సిరెడ్డి, జిల్లా అసోసియేట్ సభ్యుడు జగదీష్, మధుసుదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టుర్ శ్రీనివాస్, కరణ్ కోట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జిల్లా కార్యదర్శి ఎన్ .శ్రీనివాస్ గౌడ్, కుర్వ శ్రీశైలం,మండల అసోసియేట్ సభ్యుడు సాగర బాలకృష్ణ , ప్రభాకర్ చారి, మండల కార్యదర్శి మధుసుదన్ రెడ్డి, పి. రాజేశ్వర్, ఐనెల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి మున్నూరు బాలరాజు (బాహుబలి) గౌరవ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

మద్యం టెండర్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

వికారాబాద్, ఆగస్టు 11, మనం ప్రతినిధి: మద్యం టెండర్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ ఆవరణంలోని జిల్లా మధ్యనిషేధ ఆబ్కారి అధికారి కార్యాలయంలో మద్యం దుకాణాలకై వేస్తున్న టెండర్ల వివరాలపై ఎక్సైజ్ సూపరిం టెండెంట్ డాక్టర్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డిలతో అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో టెండర్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 59 మద్యం షాపు లకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఆగస్ట్ 18 వరకు టెండర్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 325 దరఖాస్తు లు రాగా, వికారాబాద్ సర్కిల్‌లో 15 షాపులకు 82 దరఖాస్తులు, పరిగి 12 కు 105, తాండూరు 18 కి 58, మోమిన్ పెట్ 6 కి 51 దరఖాస్తులు రాగా, కొడంగల్ 8 షాపులకు గాను 29 టెండర్ దరఖాస్తులు వచ్చా యని కలెక్టర్ తెలిపారు. 21న తేదీన డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టెండర్ల స్వీకరణలో ఎక్సైజ్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్స్ రాఘవీణ, చంద్రశేఖర్, సైదులు, శ్రీలత, అనంతయ్య, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహలక్ష్మికి వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 57,571 దరఖాస్తులు

- క్షేత్రస్థాయిలో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

తాండూర్, ఆగస్టు 11, (మనం న్యూస్): గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు టీంలను ఏర్పాటు చేసుకొని సోమవారం నుండి క్షేత్రస్థాయిలో పరిశీలన పనులను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గృహలక్ష్మి పథకం ద్వారా 3 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారీగా రిజిస్టర్లలో నమోదు చేసుకొనాలన్నారు. మండలాల వారిగా ఈరోజు టీంలను ఏర్పాటు చేసుకొని స్కూటీని పనులు చేపట్టాలన్నారు. సోమవారం నుండి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి వారం రోజులలో పూర్తి చేయాలని సూచించారు. మండలాల వారిగా ప్రతి టీంలో ఎంపీడీవోలు, తాసిల్దారులు, ఎంపీఓలు, ఏపిఎంలు ఉండాలని, మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, ఏఇ స్థాయి అధికారులు ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలన్నారు. దరఖాస్తు ధరలు తప్పనిసరిగా రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, సొంత ఇంటి స్థలంతో పాటు స్థానికంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రిజర్వేషన్లను నిబంధనల మేరకు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు బేస్మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, ఇంటి పని పూర్తయిన తర్వాత లక్ష రూపాయల చొప్పున మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలియజేశారు. లబ్ధిదారుడు తప్పనిసరిగా రెండు రూములు, ఒక మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్లను ప్రారంభించాలని సూచించారు. వెనుకబడిన తరగతుల లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కులను నియోజకవర్గాల వారిగా పంపిణీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 0-23 సంవత్సరాల లోపు గల అనాధ పిల్లలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి సోమవారం వరకు పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు సర్వేను నిర్వహించాల న్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి మండలానికి 25 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈనెల 12 నుండి 15 వరకు చేపట్టి పూర్తి చేయాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పెద్ద సైజు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆత్మ కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్, తాండూర్ ఆర్డీఓ లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు

బీసీ కులవృత్తుల లబ్ధిదారులకు లక్ష సహాయం

- అన్ని వర్గాల వారికి ప్రభుత్వం చేయూత

బషీరాబాద్, ఆగష్టు 11, మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామం (గని)కి చెందిన వడ్డే తిరుపతి, శివ,కు తాండూర్ జేఎంఎస్ గార్డెన్ లో గురువారం రోజు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బీసీ లకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం ద్వార వచ్చిన చెక్కులను అందజేశారు. మండలంలో బిసి వర్గాలకు చెందిన లబ్ధిదారులకు సుమారుగా 50 మందికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం మంజూరైనట్టు చెప్పారు. ఈ సందర్భంలో చెక్కులు అందుకున్న వడ్డే తిరుపతి, శివ మాట్లాడుతూ ముందుగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి, కెసిఆర్ ముఖ్యమంత్రి కి బీసీలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో లక్ష రూపాయల సహాయం మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . గత ప్రభుత్వాలు లోన్లకు బ్యాంకు లీకేజీ పేరట కొర్రిలు పెట్టి చెప్పులు అరిగేదాకా తిప్పుకున్నారు, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు అవేమీ లేకుండా లక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని వారు పేర్కొన్నారు. మాకు ఇచ్చినటువంటి లక్ష రూపాయల ద్వారా స్వయం ఉపాధి ద్వారా ముందుకు వెళ్లి ఆర్థికంగా అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తులకు వారం రోజుల్లో పరిశీలన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్, ఆగస్టు 11, మనం ప్రతినిధి: గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు టీంలను ఏర్పాటు చేసుకొని సోమవారం నుండి క్షేత్రస్థాయిలో పరిశీలన పనులను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సంబం ధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారీగా రిజిస్టర్లలో నమోదు చేసుకొనా లన్నారు. మండలాల వారిగా టీంలను ఏర్పాటు చేసుకొని స్కూటీని పనులు చేపట్టాలన్నారు. సోమవారం నుండి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి వారం రోజులలో పూర్తి చేయాలని సూచించారు. మండలాల వారిగా ప్రతి టీంలో ఎంపీడీవోలు, తాసిల్దారులు, ఎంపీఓలు, ఏపిఎంలు ఉండాలని, మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, ఏఇ స్థాయి అధికారులు ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలన్నారు. దరఖాస్తు ధరలు తప్పనిసరిగా రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, సొంత ఇంటి స్థలం తో పాటు స్థానికంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ రిజర్వేషన్లను నిబంధనల మేరకు తూచా తప్పకుండా పాటిం చాలని సూచించారు. గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధి దారులకు బేస్మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, ఇంటి పని పూర్తయిన తర్వాత లక్ష రూపాయల చొప్పున మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలియజేశారు. లబ్ధిదారుడు తప్పనిసరిగా రెండు రూములు, ఒక మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సి ఉంటుందని తెలియ జేశారు. గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్లను ప్రారంభించాలని సూచించారు. వెనుకబడిన తరగ తుల లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కులను నియోజకవర్గాల వారిగా పంపిణీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 0-23 సంవత్సరాల లోపు గల అనాధ పిల్లలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి సోమవారం వరకు పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు సర్వేను నిర్వహించాలన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి మండలానికి 25 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈనెల 12 నుండి 15 వరకు చేపట్టి పూర్తి చేయాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పెద్ద సైజు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆత్మ కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్, తాండూర్ ఆర్డీఓలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కృషితో పాలమూరు

- ఎత్తిపోతలకు అనుమతులు హర్షణీయం
- తాండూరుకు సాగునీరందడం ఖాయం
- నేతలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూర్, ఆగస్టు 11, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో సర్కారు పోరాటంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తి పోతలకు అనుమతులు సాధించుకున్నామని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు సాధించడం పట్ల శుక్రవారం తాండూరులో సంబరాలు నిర్వహిం చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో నేతలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధనకు తెలంగాణ సర్కారు ఎన్నో ఒడిదుడుకులను ఎదర్కొందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పోరాడి అనుమతులు సాధించు కోవడంలో తెలంగాణ వాసుల, దీక్ష, సంకల్పాలు దాగి ఉన్నాయన్నారు. రెండో దశ పనులు కూడా పూర్తయితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంద న్నారు. తాండూరు నియోజకవర్గంలో 1 లక్ష 30 వేల ఎకరాలకు కృష్ణా జలాలు అందుతాయన్నారు. ఈ పథకంలో భాగంగా పెద్దేముల్ మండలం తట్టిపల్లి వద్ద 1 టీఎంసీ రిజార్వాయుర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. త్వరలోనే తాండూరుకు కృష్ణా జలాలతో సాగునీరందం ఖాయమన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు అనుమతులు పొందడం రైతుల విజయ మని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయూం), మున్సిపల్ వైస్ వైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవన్గి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీకి భూమి పూజ

- గ్రామ సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి

బషీరాబాద్, ఆగస్టు 11, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి తెలంగాణ ప్రభుత్వం నూతనంగా గ్రామపంచాయతీ మంజూరు చేయడం జరిగింది కాబట్టి శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంలో సర్పంచ్ నవనీత రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారంగా ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారు నూతనంగా కొన్ని గ్రామ పంచాయ తీలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటికి కూడా గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేశారు సుమారుగా 20 లక్షల నిధులతో అన్ని విధాలుగా ఉపయోగపడేటట్లు గ్రామ పంచాయతీ రూమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డి ఈ కర్ణాకర్ చారి, ఏఈ వంశీకృష్ణ ,సెక్రెటరీ ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు సౌకరి, ఉప సర్పంచ్ జగదీష్ , వార్డ్ మెంబర్స్, మల్లప్ప సౌకరి పద్మమ్మ, నాగేశ్వరరావు దేవేంద్రప్ప రాములు బసప్ప, నర్సింలు మహదేవప్ప బసప్ప వెంకటప్ప లక్ష్మప్ప వీరేశం జగ్గయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

భువనగిరి, ఆగస్టు 11 (మనం న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధికారులతో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో పనులు నిర్వహించాలని, అతిథులకు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం, వేదిక నిర్మాణం, ఫ్లవర్ డెకరేషన్, షామియానాలు, మైక్ సౌండ్, అభివృద్ధి సంక్షేమ పథకాల స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా ప్రగతిపై ముఖ్య అతిథి ప్రసంగం పాఠానికి వివిధ శాఖల అధికారులు క్లుప్తంగా స్పష్టంగా నోట్స్ ఇవ్వాలని తెలిపారు. వేడుకలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, దేశభక్తి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉద్యోగుల ప్రశంసా పత్రాలకు సంబంధించి ఎక్కువ సంఖ్య వున్న శాఖ మూడు, తక్కువ సంఖ్య ఉన్నశాఖ ఒకటి చొప్పున అవార్డులకు నామినీలు పంపాలని, స్వాతంత్ర్య దినోత్సవ రోజున అన్ని శాఖల అధికారులు తమ సిబ్బంది ఏ ఒక్కరూ కూడా గైరు హాజరు కాకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు సుందరంగా, ఘనంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టరేటు ఆవరణలో వేదిక నిర్మాణ పనులను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, అడిషనల్ డిసిపి రవి కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఇఇ శంకరయ్య, ఇడి ఎస్.సి. కార్పోరేషన్ శ్యాంసుందర్, ఎస్.సి. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లి ఖార్జునరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్, ఇఇ పంచాయితీ రాజ్ వెంకటేశ్వర్లు. మిషన్ భగీరథ ఇఇ లక్ష్మణ్, జిల్లా, యువజన అధికారి ధనుంజయ్, కలెక్టరేటు సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

చేనేతల బతుకుల జీవితాల్లో వెలుగు నింపిన నరేంద్ర మోడీ

- కొప్పెర శ్యామల

యాదగిరిగుట్ట, ఆగస్టు 11, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ నేషనల్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేనేత కార్మికుల వారోత్సవాలలో భాగంగా భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వద్ద నరేంద్ర మోడీ ప్రోద్బలంతో 2015లో నేషనల్ హ్యాండ్లూమ్ ఉండేలా ప్రకటించి ఆగస్టు నెల అంత ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం నిర్వహించే విధంగా నరేంద్ర మోడీ కృషిచేసి ఈసారి పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వారోత్సవాలు కింద తీసుకొని కార్మికులని కమ్మరి వడ్రంగి చేనేత కార్మికుల సన్మానం చేయాలని ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కొప్పెర శ్యామల విచ్చేశారు ఈ కార్యక్రమం చేనేత కార్మికుల కష్టాన్ని గుర్తించి మోడీ ఆగస్టు 7న చేనేత దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి జాగృతం చేసి ఆయన పాలనని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని ఆమె అన్నారు. మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షురాలు బోడ యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు మీసకలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు వైజయంతి, గోనె సరూప సహాయ కార్యదర్శి జాలపు వనజా రెడ్డి సీనియర్ నాయకురాలు దొంత సుమిత్ర రచ్చ లక్ష్మీబాయి భారతమ్మ గుర్రం వసంత భాగ్యలక్ష్మి భజన మండలి భవాని తులసి బాయి రత్నమాల సత్యవాణి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ గారు. మార్గం సుధాకర్ బోడ సురేష్. గౌలికారు జవహర్లాల్ గాయత్రి భజన మండలి మన ప్ర. దానమంత్రి చేనేత వస్త్రాల సంబరాల సందర్భంగా చేనేత వృత్తి ఆధారపడిన అనిత రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సామల గారు సన్మానం చేసినారు.

ఆచారి మృతి బాధాకరం

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

చింతపల్లి, ఆగస్టు 11, (మనం న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకుడు సుంకోజి ఆచారి మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఆచారి శుక్రవారం కన్నుమూశారు. సిపిఐ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో మృతదేహంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆచారి తన తుది శ్వాస వరకు ఎర్రజెండ పక్షానే నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య. సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, నాయకులు మల్గం నరసింహ, కోడిదల వెంకటయ్య కుటుంబ సభ్యులు భీమాచారి ఏనమ్మ, బోజ్యాచారి, వెంకటాచారి, లక్ష్మాచారి, సాయికుమార్, శివ, సుజాత తదితరులు ఉన్నారు.

నలుగురు బిజెపి సర్పంచులు బీఆర్ఎస్‌లో చేరిక

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, ఆగష్టు 11, (మనం న్యూస్) : అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బిజెపి నలుగురు సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు 500 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే నివాసంలో బిల్లా తండా కు చెందిన జ్యోతి భాస్కర్ నాయక్, దెయ్యాల బండ తండా సర్పంచ్ లలితా శ్రీను నాయక్ ముస్తాపురం సర్పంచ్ వంకరి లావణ్య నారాయణ, ధర్మారం సర్పంచ్ మాలోతు మాల్యా నాయక్ ఆలేరు నియోజకవర్గ విద్యార్థి నాయకుడు రేఖల రమేష్ యాదవ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించినాక తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ధనవంతులను చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలోకి రావడం శుభ పరిణామం అని అన్నారు.నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. డిసిసిబి చైర్మన్ టెస్కబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ ఖాళీ అయిందని అన్నారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీలో నేనే ఎమ్మెల్యేను అని చెప్పుకుంటూ తిరుగుతున్న ఒక వ్యక్తి ఎంతో మంది భూములను కొల్లగొట్టి జనార్ధన ధ్యేయంగా పనిచేశారని ఆ వ్యక్తి ఈమధ్య అవాకులు చివాకులు పలుకుతున్నాడని ఆయన మాటలు ప్రజలు ఎవరూ పట్టించుకోరని అన్నారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు కాబట్టి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతను గెలిపించడం జరిగిందని మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ పర్యాయం 50 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గొంగిడి సునీత గెలుస్తుందని అన్నారు. బిజెపి పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బిజెపి ఎంపీ సోయం బాబురావు బంజారా నాయకులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని అనడం పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఖండించకపోవడంతో బిజెపికి రాజీనామా చేశామని బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు బిల్లా తండా వార్డు సభ్యులు గుగులో బుజ్జి నాయక్ భుక్యాబీక్యాయా నాయక్ బుక్య శ్రీరాములు నాయక్ . రుస్తాపురం సీనియర్ నాయకులు సుంకరి నారాయణ, మాడోతు శ్రీనివాస్ నాయక్, వాంకుడోత్ హచ్చు నాయక్ మోహన్ నాయక్, నాగరాజు నర్సి రెడ్డి, జిల్లా తండా యువ నాయకుడు జి భాస్కర్ నాయక్ మాలోతు విటల్ నాయక్ శ్రీనివాస్ నాయక్‌తో పాటు బిజెపి సీనియర్ నాయకులు బిజెపి నాయకులు టిఆర్ఎస్ చేరారు.

గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్

చింతపల్లి ఆగస్టు 11, (మనం న్యూస్): గిరిజనుల సాంప్రదాయానికి తీజ్ పండుగ ప్రతీకని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం ధైర్యపూరి తండాలో ఈమాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తీజ్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తీజ్ పండుగ సంబురాలను రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలు, తండాలలో, గూడలలో, గిరిజనులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు.తమకు మంచి వరుడిని ప్రసాదించ మని దేవుడిని వేడుకుంటూ పెళ్లీడుకు వచ్చిన యువతులు 9రోజుల పాటు నవధాన్యాలకు పూజలు చేయడం తీజ్ ప్రత్యేక అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పీసీసీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, డీసీసీ కార్యదర్శి లెండల మోహన్ రావు,డీసీసీ అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి,వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ రవి నాయక్, సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్ నాయక్,మాజీ సర్పంచ్ శత్రు నాయక్,కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

- ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్

మిర్యాలగూడ, ఆగష్టు 11, (మనం న్యూస్) : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో వెంటనే ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో ఈ నెల చివరి వారంలో జరిగే విశ్వరూప మహాసభ ను విజయవంతం చెయ్యాలని ఎమ్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్ ఎస్ ఎఫ్ నల్గొండ జిల్లా కో కన్వీనర్ నూకపంగ మోహన్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెబుతున్న బీజేపీ ప్రభుత్వం చేతల్లో మాత్రం చిత్త శుద్ధి చూపించడం లేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని దీనికి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్న నల్గొండ లో జరిగే విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సును జయప్రదం చెయ్యాలని ఈ నెల చివరి వారంలో చలో హైదరాబాద్ పేరుతొ జరిగే విశ్వరూప మహాసభకు మాదిగ సహోదరులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి కరుణాకర్, ఎమ్ ఎస్ ఎఫ్ నాయకులు వినోద్, ప్రసాద్, చింటూ, కావేరి, పూజ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- పాల ధరలను పెంచి ప్రోత్సహిస్తోంది
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఆగష్టు 11, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో విజయ డైరీ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా, పాల ఉత్పత్తులపై పాడి రైతులకు రాష్ట్ర డెయిరీ డెవెలప్ మెంట్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ సోమ భరత్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ యానిమల్ హస్బెండరీ అండ్ ఫిషరీస్ విజయ డైరీ ఎండి ఆధార్ సిన్హా, జిల్లా కలెక్టర్ ఆర్ వికర్ణన్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ యన ఎమ్మెల్యే మాట్లాడారు. పాడి రైతులకు పాల ధరలను పెంచి ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టాల్లో ఉన్న విజయ డైరీని లాభాల్లోకి తెస్తోందన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాడి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంస్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంపత్, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ నందిని రవితేజ, జడ్పీటీసీ లలిత హాథిరామ్, వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, యూసుఫ్, దారగాని వెంకటేశ్వర్లు, సిద్దయ్య, సోము స్వైది రెడ్డి, బాల సత్యనారాయణ, పాచు నాయక్, కిషన్ నాయక్, ఎంపీడీఓ జానయ్య ఉన్నారు.

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వం నమోదు

తిరుమలగిరి ఆగస్టు 11 మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో రెండో రోజుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక జడ్పీహెచ్ఎస్, సిపిఎస్, బిసిఎస్‌సి కాలనీ తిరుమలగిరి నందపురం తాటి పాముల అనంతారంలోని మోడల్ స్కూల్‌లో సభ్యత్వ నమోదు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు క్రాంతి కూమార్ మాట్లాడుతూ. మోడల్ స్కూల్ సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని బదీలల గురించి ఇఫ్లీడ్ పిటిషన్ కొరెట్‌కు సబ్‌మిట్ చేశామని తెలిపారు. త్వరలో బదిలీలు జరుగుతాయని పేర్కొన్నారు. టిఎస్ యూటిఎఫ్ సంక్షేమ నిధులలో అందరు సభ్యులుగా చేరారని సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ, అలాగే పిఆర్‌సి కమిటీని నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్‌తో కూడిన బదిలీలను చేపట్టాలని సిపిఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కూమార్, యూటిఎఫ్‌జిల్లా కార్యదర్శి సోమన్న, ఉపాధ్యాయులు వీరు నాయక్, జానయ్య, సోమసుందర్, వివిఎన్ చారి, మధు, లింగయ్య, రజిని, కవిత, హేమలత, రాధా తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, ఆగస్టు 11, (మనం న్యూస్): యదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి,జంగంపల్లి, రాళ్ళ జనగం,లప్ప నాయక్ తండా గ్రామల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే ఉన్నదని బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. రాళ్లజనగం గ్రామంలో సుమారు 20మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం రాళ్ళ జనగాం గ్రామంలో,లప్ప నాయక్ తండాలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మోడీ, అమిత్ షాల దిష్టిబొమ్మ దహనం

భువనగిరి, ఆగస్టు 11, (మనం న్యూస్): మణిపూర్ మహిళల పై క్రూరమైన దాడులను నిరసిస్తూ భువనగిరి ముస్లిం జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మను ప్రిన్స్ చౌరస్తా వద్ద దగ్ధం చేసిన అనంతరం కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు ఎండి అథాహర్, కౌన్సిలర్ సలావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి మజార్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాన్లీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టైగర్ అభేదలి భాయ్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలు : మంత్రి

సూర్యాపేట, ఆగస్టు 11, మనం ప్రతనిధి: తెలంగాణ రాష్ట్రంలో విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా ప్రభుత్వ పాఠశాలలు మారాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలయంలో ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా వస్తువుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా 155 సర్కార్ పాఠశాల లకు క్రీడా వస్తువులతోకూడిన కిట్లను మంత్రి స్వయంగా అందజేశారు. ప్రస్తుత సమాజంలో చిన్నారులకు కావాల్సిన అసలైన విద్య క్రీడలతోనే లభిస్తుందని చిన్న వయసునుండే క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. జీవితాన్ని చదవడంలో క్రీడలదే ప్రముఖపాత్ర అని చిన్న చిన్న కారణాలతో ఇటివల కాలంలో పిల్లలు క్షణికావేశంలో ఆగత్యాలకు పాల్పడానికి కారణం తరగతి, హస్టల్ గదికి పరిమితమవుతు క్రీడలకు దూరంగా ఉండటంతో క్రీడాస్ఫూర్తి కొరవడమే ఇలాంటి సంఘటలను దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో సెల్, టీవిలకే పరిమితమవుతుండటంతో చిన్న కారణాలతో ఒత్తిడికి గురి అవుతున్న పిల్లలను బయట పడేయటంలో క్రీడలదే ప్రధాన పాత్ర అని తెలిపారు. గెలుపోటములు ద్వారా వచ్చే అనుభవాలు జీవితంలో అటుపోట్లను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన క్రీడలలో సైతం వేలాదిగా ప్రజలు పాల్గొనటం, అందులో 27వేల మంది మహిళలు పాల్గొనటం తనకేంతో సంతోషాన్ని ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. 50 ఏండ్ల వయసులో సైతం మహిళలు కబడ్డీ ఆడటం ఆటలు నిర్వహిలచినందుకు తనకు ధన్యవాదాలు చెప్పడం సంపూర్తినిచ్చిందన్నారు. సూర్యాపేట జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డీఈఓ ఆశోక్, క్రీడల విభాగం అధికారి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల పంతుళ్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

- టిడిపి మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్

చింతపల్లి ఆగస్టు 11, (మనం న్యూస్): తెదేపా తోనే అభివృద్ధి సాధ్యమని చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు యాచారం రవీందర్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి మధ్యభాగంలో ఈ నెల 13 తెదేపా జెండా ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, దేవరకొండ ఇంచార్జ్ కృష్ణయ్య హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా సీనియర్ నాయకులు ఉప్పల రమేష్, మండల ఉపాధ్యక్షుడు దోటి సంతోష్, రెడ్డగొని పెద్దయ్య, ఏదుల సాయిలు, సిద్ధ గొని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆర్థికంగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల, ఆగస్టు 11, (మనం న్యూస్): వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారికి ప్రభుత్వం అందిస్తున్న 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి వెనుకబడిన తరగతుల కులవృత్తుల 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకం లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 14 రకాల కులవృత్తులు చేసుకునే జీవించే వెనుకబడిన తరగతులకు చెందిన వారికి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లాలో 2 వేల 668 మంది అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయగా ప్రస్తుతం మొదటి విడతగా నియోజక వర్గానికి 300 మంది లబ్దిదారుల చొప్పున జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజ కవర్గాలలో 900 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని, మిగిలిన వారికి విడతల వారిగా అందించడం జరుగుతుందని తెలిపారు.

ఆర్థిక సహాయం పొందిన లబ్దిదారులు తాము చేస్తున్న కుల వృత్తులను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ప్రతి మండ లానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి వారి ద్వారా నిరంతరం పర్య వేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కు మార్, మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ కమీషనర్లు మారుతి ప్రసాద్, రమేష్ మున్సిపల్

చైర్మన్లు పెంట రాజయ్య, ఈసంపల్లి ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది ఆందోళన బాట

కరీంనగర్, ఆగస్టు 11, (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ నెల16 నుండి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించాలని మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది నిర్ణయించారు.తెలంగాణా రాష్ట్ర మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బంది సమావేశం శుక్రవారం ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 16 నుండి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయిం చారు. తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో గత 10 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. హాస్టల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కార్మికులకు వేతనాలు పెంచి నిర్దిష్ట డ్యూటీ చార్ట్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు లావణ్య, కృష్ణ వేణి, సునీత, లత, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ చిత్రలేఖన పోటీలు

కొత్తపల్లి, ఆగస్టు 11, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కొత్త పల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారం భించారు. దాదాపు 430 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు చిత్ర లేఖన పోటీల్లో పాల్గొని ఆకర్షణీయమైన బొమ్మలను చిత్రీకరిం చారు. వీటిల్లో ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులను అందించనున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సాంఘీక శాస్త్ర, చిత్రలేఖన ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టల్ శాఖ బైక్ ర్యాలీ

గోదావరిఖని, ఆగస్టు 11 (మనం న్యూస్): హర్ ఘర్ తిరంగాలో భాగంగా గోదావరిఖనిలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ నుండి ప్రధాన చౌరస్తా, రామగుండం కార్పొరేషన్ మున్సిపల్ ఆఫీస్ మీదుగా గోదావరిఖని బ్రిడ్జి వరకు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం గోదావరిఖని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ అరికిల్ల నరేష్ మాట్లాడుతూ ప్రతి పోస్టాఫీస్లో జాతీయ జెండాలు అందుబాటులో ఉన్నాయని, కేవలం 25 రూపాయలు చెల్లించి జెండా పొందవచ్చని తెలిపారు. ఆన్లైన్లో కూడా బుక్ చేసుకునే వెసులు బాటు ఉందని, డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఇపోస్ట్ఆఫీస్.జివోవి.ఐన్ ద్వారా బుక్ చేసుకున్న మరుసటి రోజే స్థానిక పోస్టుమాన్ ద్వారా నేరుగా ఇంటికి డోర్ డెలివరీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పోస్ట్ మాస్టర్ వేణుగోపాల్, మెయిల్ ఓవర్సీర్స్ సతీష్, పోచయ్య, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

వీహెచ్పీ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్, ఆగస్టు 11 (మనం న్యూస్): పర్యావరణం పట్ల అవగాహనతో పాటు పండుగలను ప్రకృతి అనుసారంగా జరుపుకునే విధానంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రూపొం దించిన మట్టి గణపతుల పోస్టర్ను కలెక్టర్ బి.గోపి శుక్రవారం ఆవిష్క రించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పండుగలను, ఉత్సవా లను పర్యావరణానికి హాని కలుగకుండా జరుపుకోవాలని సూచిం చారు. మన సంప్రదాయ పండుగలను ప్రకృతికి, సకల జీవకోటికి హాని జరగకుండా నిర్వహించుకోవాలని, వినాయక చవితి, నవ రాత్రుల సందర్భంగా నీటిలో సహజంగా కరిగే మట్టి గణపతులు, సహజ రంగులను వినియోగించి చెరువులను రక్షించుకోవాలని తెలి పారు. పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ ఉంటుందని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండేలా మన జీవన విధానం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగ్ ప్రముఖ్ రాధాకృష్ణారెడ్డి, భజరంగ్ దళ్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, జిల్లా సహ ప్రముఖ్ కన్నం శంకర్ , నగర కార్యదర్శి మనోజ్ లాహోటి, వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు గాండ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని కాపాడుదాం

- ఇందుర్తి సర్పంచ్ స్వరూప
- ప్రజలకు బట్ట సంచులు, మొక్కల పంపిణీ

చిగురుమామిడి, ఆగస్టు 11, (మనం న్యూస్): ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడేందుకు కంకణబద్ధులై ముందుకు సాగాలని చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ సర్పంచ్ అందె స్వరూప స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన ఇందుర్తి గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి స్వరూ ప మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ భూమిలో కలిసి పోవ డానికి వేల సంవత్సరాలు పడుతుందని, దాని వాడకం వల్ల నష్టమే తప్ప లాభం లేదన్నారు. అందుకే గ్రామంలో కూరగాయలకు ప్రతి వస్తువులకు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా బట్టసంచులే ప్రతి ఒక్కరు వాడాలని సూచించారు. రాబోయే తరాలకు మంచి వాతా వరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను విడనాడాలని పిలుపు నిచ్చారు. ప్లాస్టిక్‌ను నివారించేందుకు వీలుగా గ్రామంలోని ప్రతి ఇంటికి బట్ట సంచుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ కరీంనగర్, స్వచ్ఛ ఇందుర్తి లో భాగంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం

తీసుకున్న నిర్ణయాన్ని పలువురు గ్రామ ప్రజలు అభినందించారు. అనంతరం సర్పంచ్, వార్డు సభ్యులతో గ్రామ కార్యదర్శితో కలిసి గ్రామ ప్రజలకు బట్ట సంచుల తోపాటు ఇంటికి ఒక మొక్కను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుపూరి విష్ణుమాచారి, ఆకుల శ్రీను, సిరాజ్, సుదగోని శ్రీనివాస్, స్కూల్ చైర్మన్ ఉస్మాన్, ప్రధానోపాధ్యా యులు లక్ష్మణ చారి, వైద్యాధికారి నిర్మల, బ్యాంకు మేనేజర్ ఆశిష్, గోలే రమేష్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాద రఘునాథ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, సిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి, నాయకులు అందె చిన్నస్వామి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ వసతులు

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం, ఆగస్టు 11, (మనం న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యా వసతులను కల్పించారని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ వంగాల సరోజన అధ్యక్షతన మన ఊరు మనబడి కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాలలో నిర్మాణం చేసిన అదనపు గదులను, గౌడ కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ఆముదాలపల్లి క్రాస్ నుంచి మెట్ పల్లి గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ, మహిళ డప్పు కళాకారుల ఆట పాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలి పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా నిధులు విడుదల చేసు న్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా తెలంగాణలో పేదలకు కార్పొ రేట్ విద్యను అందించాలని లక్ష్యంతో పేద కుటుంబాలకు చెందిన విద్యా ర్థులకు కార్పొరేట్ విద్యా, వసతులు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరుమనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా ఎదిగే దుకు గాను రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ తో పాటు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వంగల సరోజన, ఎంపీటీసీ

కొయ్యడ శోభారాణి కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ తోట సంపత్, పాలకవర్గ సభ్యులు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, ఎంపీటీసీల పురం అధ్యక్షుడు పెద్ది శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లు మానస, రాజయ్య, భద్రయ్య, రజిత, ఎంపీటీసీలు మోయిన్ సింగిల్ విండో చైర్మన్ సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, హుజురా బాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వీరస్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వీరస్వామి, జిల్లా కో-ఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, నాయకులు శ్రీనివాస్, వెంకటేశం, సతీష్‌తో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం పని చేసేది తెలంగాణ ప్రభుత్వం

- హిందూ ముస్లిం కలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- మంత్రి గంగుల కమలాకర్
- కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (మనం న్యూస్): పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వంతెలంగాణ ప్రభుత్వమని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ నియోజవర్గం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు, రాష్ట్రం వచ్చిన తర్వాత ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.తెలంగాణ వస్తే కరెంటు ఉండదని, హిందూ ముస్లింల గొడవలతో శాంతిభద్రతలు లేకుండా పోతాయని పరిస్థితులు భయంకరంగా ఉంటాయని భయాందోళనకు గురి చేశారన్నారు. నిరుపేద లకు వెనుకబడిన వారికి సేవ చేసుకునే గొప్ప అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాకముందు నిరు పేదింటి ఆడబిడ్డల పెళ్లి చేసేందుకు ఆర్థిక ఇబ్బందులు పడ్డ పరిస్థితులు ఉండేవి, అయినవారు సైతం ఓ చెయ్యి వేస్తానంటూ ముందుకు రాని రోజులు ఉండేవాని, అప్పు చేసి ఆడబిడ్డ పెళ్లి ఘనంగా నిర్వహించి చివరకు అప్పులు కట్టలేక భూము లు అమ్ముకున్న రోజులు ఉండేవని తెలిపారు. అలాంటి నిరుపేద యువ తుల వివాహాలకు సీఎం కేసీఆర్ మేనమామగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేరుతో లక్ష రూపాయలు ఇస్తున్నారన్నారు. ప్రపంచంలోనే కల్యాణ లక్ష్మి ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే

అన్నారు.కరీంనగర్‌లో రోడ్లను సుందరంగా తీర్చిదిద్దామని, డ్రైనేజీలను గొప్పగా నిర్మించాం అన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టి తమాషా చూసేవారని, హిందూ ముస్లింలు కలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అన్నారు.కెసిఆర్ పాలనలో శాంతి భద్రతలు భేషుగ్గా ఉన్నాయని,శాంతి భద్రతలు లేని చోట అభివృద్ధి కుంటుపడు తుందన్నారు. కేబుల్ బ్రిడ్జి మానేరు రివర్ ఫ్రంట్ లు కరీంనగర్ కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా 125 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 1కోటి 25 లక్షల14 వేల500 రూపాయల విలువ గల చెక్కులను మరియు అతి లబ్ధిదారునికి చీరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, ఆర్డీవో మహేశ్వర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, చల్ల హరి శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జాన్సన్ గ్లోబల్ హైస్కూల్‌లో ఐఐటీ ఫౌండేషన్ ప్రారంభం

కరీంనగర్, ఆగస్టు 11, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ ఆధ్వర్యంలో నూతనంగా ఐఐటి ఫౌండేషన్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్ మంలో పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా ఐఐటి, నీట్‌లతో మరింత నాణ్యమైన విద్యనందించేందుకు వీలుగా ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్లు మహిపాల్, వరప్రసాద్, హరికృష్ణ, రామ్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రధానోపా ధ్యాయులు జయప్రకాష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సేవలందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- అడిషనల్ డీసీపీ (పరిపాలన) సి రాజు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 11, (మనం న్యూస్): ప్రజలకు సత్వరం సేవలందించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగాలని కరీంనగర్ పోలీస్ అడిషనల్ డిసిపి (పరిపాలన) సి రాజు అన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొం దించేందుకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు చెందిన పరిపాలన అధికారులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారంనాడు కమీషనరేట్ కేంద్రంలో జరి గింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి (పరిపాలన) సి రాజు మాట్లా డుతూ ప్రజల ఫిర్యాదు లపై సత్వరం స్పందించి, వేగవంతంగా విచారణ జరిపి చర్య లు తీసుకోవాలన్నారు. వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన కు వచ్చే ప్రజల కనీస మర్యాదనిచ్చి ఫిర్యాదులను స్వీకరించాల న్నారు. ఇతర విషయాలకు సంబంధించిన విషయాల్లో తగు సూచనలు, సలహాలను అందించాలని తెలి పారు. డయల్ 100 ఫిర్యాదులపై తీవ్రతను బట్టి స్పందించి చర్యలు తీసుకో వాలని చెప్పారు. బ్లూకోల్స్, పెట్రోకార్ బృందాలు ఫిర్యాదు అందిన వెంటనే నిర్దేశిత సమయంలోపు సంఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక సమా చారం సేకరించడంతోపాటు సత్వరం సేవలం దించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు చెందిన పరిపాలన అధికారులు అన్నివిభాగాల పనితీరుపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగిఉండి, ప్రతి విభాగం పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరిగిందని, ప్రతి పోలీసు అధికారి శ్రద్ధతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. వివిధ విభాగాల విధి నిర్వహణ సందర్భంగా ఎలాంటి సందేహాలు తలెత్తినా నిపుణు లను సం ప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్య లపై సత్వరం స్పందిస్తూ మెరుగైన సేవలను అందిం చడం ద్వారానే పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పి కాశయ్య, ఎస్బిఐ ఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా భాధ్యతలు స్వీకరించిన జోగినపల్లి అనుపమ రావు

శంకరపట్నం, ఆగస్టు 11, (మనం న్యూస్): శంకరపట్నం మండల తహసీల్దార్ గా జోగినపల్లి అనుపమ రావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ప్రభుత్వం శంకరపట్నం తహసీల్దారుగా అనుపమ రావును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం తహసీల్దార్‌గా అనుపమ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అనుపమ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు లక్ష్మారెడ్డి, అరుణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, జూని యర్ అసిస్టెంట్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

రామగుండం మున్సిపల్ కమిషనర్‌గా నాగేశ్వర్ బాధ్యతల స్వీకరణ

గోదావరిఖని, ఆగస్టు 11, (మనం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా సిహెచ్.నాగేశ్వర్ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగర మేయ ర్ బింగి అనిల్ కుమార్‌తో పాటు కార్పొరేటర్లు, మున్సి పల్ అధికారులు, సిబ్బంది కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు అం దించి స్వాగతం పలికారు.

నిజమైన అర్హుల కోసమే గృహాలక్ష్మి

- అర్హులను మాత్రమే ఎంపిక చేయాలి...
- సమగ్ర పరిశీలన చేపట్టాలి : కలెక్టర్

మహబూబాబాద్, ఆగస్టు, 11(మనం ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలక్ష్మి పథకం అందేలా అధికారులు పరిశీలన చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో గృహాలక్ష్మి పథకం క్రింద లబ్ధిదారులను గుర్తించే విధి విధానాలపై పరిశీలనాధికారులకు సమగ్ర అవగాహన కార్యక్రమం ను కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ... జిల్లాలో గృహాలక్ష్మి పథకం క్రింద 52వేల 241 దరఖాస్తులు చేసుకు న్నట్లు తెలియజేసారు. ఈ నెల 11 వ తేదీ నుండి 20వ తేదీలోగా మండల స్థాయి అధికారి తో పాటు జూనియర్ స్థాయి అధికా రి బృందంగా ఏర్పాటు కావాలని క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి వాస్త వాలను పరిగ ణనలోకి తీసుకోవాలన్నారు.దరఖాస్తు పెట్టిన లబ్ధిదా రులు ఓటరు గుర్తింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామంలో నివాసిగా గుర్తింపు కలిగి, సొంత ఇంటి స్థలం కలిగి ఉండాలన్నారు.గృహాలక్ష్మి క్రింద స్వీకరించిన దరఖాస్తులు నివేదిక, హార్డ్ కాపీతో సహా సాఫ్ట్ కాపీ అందజే యాలన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గానికి 3వేలు, డోర్నక ల్ నియోజక వర్గానికి 3వేలు కేటాయించడం జరిగిందని, పాలకుర్తి, ములు గు, ఇల్లందు నియోజక వర్గాలకు కలిపి 2670 కేటాయించగా మొత్తం జిల్లాలో 8,670 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంద న్నారు. గృహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి జాగాలో ఇల్లు నిర్మించు కునే వాళ్ళకి మూడు లక్షలు ఆర్థిక సహాయంగా ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందన్నారు. గృహలక్ష్మి కింద ఇల్లు నిర్మించుకునే వాళ్లకు సొంత ఇల్లు ఉండకూడదని తప్పనిసరిగా స్థానికుడై ఉండాలన్నారు 18

సంవత్సరలు పైబడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండాలన్నా రు.గృహ లక్ష్మి లబ్ధిదారుల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పి సీఈవో రమాదేవి డి ఆర్ డి ఎ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు ఎంపీడీవోలు తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

కలెక్టర్ శశాంకకు జాతీయ పతాకాన్ని అందజేసిన తపాల శాఖ అధికారులు

మహబూబాబాద్, ఆగస్టు 11(మనం ప్రతినిధి): తపాలా శాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో పోస్టల్ పర్యవేక్షకులు సుధాకర్ జిల్లా కలెక్టర్ శాంకని శుక్రవారం మర్యాదపూ ర్వకం గా కలిసి జాతీయ పతాకాన్ని అందజేశారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమాన్ని పురస్క రించుకొని ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవే యాలన్న నినాదంతో తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను విక్రయిస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పోస్ట్మాస్టర్ కోట సుధాకర్ ,సహాయ పోస్ట్మాస్టర్ సైదా నాయక్, పోస్టల్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, పోస్ట్మాన్ ఎం ఆంజ నేయులు, ఎం.టి.ఎస్.లు ఎస్.హరికృష్ణ, ఎం.శంకర్ తది తరులు పాల్గొన్నారు.

గార్లలో సామూహిక సీమంతాలు

గార్ల , ఆగస్టు 11(మనం న్యూస్): గార్లలో గర్భిణీ స్త్రీలకు అంగన్ వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక రైతు వేదికలో ఘనంగా సామూహిక శ్రీమం తాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు పోష ణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ ఎల్లమ్మ హాజరయి గర్భిణీలకు పండ్లు పూలు చీరలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ మహిళలు శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సామూహిక కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ భద్రాద్రి కొత్తగూడెం జడ్పి చైర్మన్ కోరం కనకయ్య జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ వార్డు సభ్యులు పల్లెపంగు నాగరాజులకు సిడిపిఓ ఎల్లమ్మ అంగన్వాడీ టీచర్లు సూపర్ వైజర్ సంపూర్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సూఫర్ వైజర్ సంపూర్ణ అంగన్ వాడి టీచర్లు పద్మ, క్రిష్ణవేణి ,సుజాత,సరిత, కనకతార,శ్రీలక్ష్మీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

- దంతాలపల్లి ఎస్ఐ రమేష్ బాబు

దంతాలపల్లి, ఆగస్టు 11 (మనం న్యూస్)ః మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకు న్నట్లు ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు తెలియ జేశారు. పడమటి గూడెం గ్రామానికి చెందిన ఆర్ముర్ల రాములు అనే వ్యక్తి ఎపి 36 ఏ వై 0677 నెంబరు గల తన జహన్ డీఆర్ ట్రాక్టర్‌లో శుక్ర వారం ఉదయం అక్రమంగా కొమ్ములవంచ గ్రామం, ఆకెరు వాగు నుండి దంతాలపల్లి గ్రామము మీదుగా ఇసుకను అక్ర మంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలియ జేశారు. ఆ ట్రాక్టర్‌ను సంబంధిత దంతాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు అప్పగించినట్లు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిపిఎం కార్యాలయాలు కష్టజీవుల పోరాట కేంద్రాలు

- బిజెపి మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా వామపక్ష ఉద్యమం
- సిపిఎం కార్యాలయ ప్రారంభ సందర్భంగా జి.నాగయ్య

కురవి, ఆగస్టు 11 (మనం న్యూస్) ః సిపిఎం కార్యాలయాలు కష్టజీ వులు,పేదల సమస్యల పరిష్కారానికి కేంద్రాలుగా నిలబడాలని, ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలో సిపిఎం నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవం జరిగిన సందర్భంగా సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యాలయాలు పేదలకు అండదండగా ఉంటాయని వారి సమస్యల పరి ష్కారం కోసం పోరాటాలు నిర్వహించడానికి ముందుకు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. బూర్జువా పార్టీల కార్యాలయాలు నాయకులు ఇళ్లలో మాత్రమే ఉంటాయని కమ్యూనిస్టు కార్యాలయాలు మాత్రం ప్రజా పోరాటాలకు కేంద్రాలుగా ఉంటాయని తెలిపారు. కమ్యూనిస్టు కార్యాల యాలు పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తాయని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలు బడుగు బలహీన వర్గాలు కష్టజీవులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహించాలని వెల్లడించారు. దేశంలో బిజెపి మతో న్మాదాన్ని, పాసిజాన్ని అమలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతుందని తెలిపారు. ప్రజలను విభజించి పాలిస్తూ ప్రజల మధ్య ద్వేషాలను రగులుస్తుందని ఇది ప్రధానంగా పేదలకు నష్టం చేసే చర్యని ఆయన వెల్లడించారు. రాజ్యాంగ సంస్థలైన సిబీఐ ,ఈడి లను ఉపయోగించుకొని కమ్యూనిస్టులు, మేధావులు ఇతర పెద్దలను దేశద్రోహులుగా చిత్రీకరించి వారిని జైల్లో పెడుతుందని అన్నారు.ఇది ఎంత కాలం ఉండదని. బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఐక్యమవు తున్నారని నాగయ్య తెలిపారు. మణిపూర్ ఘటన దేశం మొత్తం సిగ్గుపడే ఘటనని మోతీలను రెచ్చగొట్టి వారికి తుపాకులను ఇచ్చి కుకీలపై దాడులు నిర్వహించడంలో ప్రభుత్వ పాత్ర స్పష్టంగా తేలిందని ఆయన అన్నారు. మోతీ వర్గం దాడుల్లో 150 మంది కాల్చివేయబడ్డారని వేలాది మంది నిరాశ్రయులైన అనేక మంది మహిళ లపై అత్యాచారాలు జరిగా యని ఆయన అన్నారు. బిజెపిని ఓడించి లౌకిక పక్షాలను ఐక్యం చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నా రు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించే పాత్రలో టిఆర్ఎస్ కలిసి రావాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి వ్యతిరేక పాత్ర పోషిస్తున్న ప్పటికీ స్థానికంగా ఎమ్మెల్యేలు నాయకులు కొంతమంది ఆ సోయి లేకుండా ఉన్నారని ప్రధానంగా డోర్నకల్ నియోజకవర్గం లో ఉన్న

ఎమ్మెల్యే వామపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం వారి పట్ల దాడులు దౌర్జన్యాలు చేయడం మానుకోవాలని ఆయన హితోవు పలికారు. గతంలో సిపిఎం చేసిన పోరాట ఫలితంగానే వెన్నవరం కాలువ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిందని, ఈ ప్రాంతం కాలువల సౌకర్యం ఉండి నీటితో కలకలాడుతుందంటే దానికి కారణం ఆనాడు సిపిఎం చేసిన పోరాటమేనని నాగయ్య వెల్లడించారు. సిపిఎం ఆనాడు పోరాటం చేస్తుంటే కొంతమంది నాయకులు దాన్ని చూసి నవ్వారని కానీ వారి ముఖాలు ఇ ప్పుడు తెల్లబోయాయని నాగయ్యా అన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఉమ్మడి జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు వచ్చాయని గుడిసెల పోరాటాలు చేయడం ద్వారానే పేదలకు స్థలాలు దక్కాయని అన్నారు కానీ ఈరోజు ప్రభుత్వాన్ని ఆధారపడితే ప్రజలకు ఇళ్ల స్థలాలు వచ్చేటియా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలి ఇచ్చి వారిని ఆదుకోవాలని అదేవిధంగా ఇంటి స్థలం ఉన్న పేదలకు మూడు లక్షల కాకుండా దాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య అధ్యక్షతన సభ జరిగింది. తొలుత సీపీఎం మండల కార్యాలయాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య ప్రారంభించారు. సిపిఎం సీనియర్ నాయకులు జి రాములు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మండల సిపిఎం సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ప్రద ర్శనగా బయలుదేరి ఓం ఫంక్షన్ హాల్ వద్ద సభ నిర్వహించారు. ఈ సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రా జు, శెట్టి వెంకన్న, గునగంటి రాజన్న, ఆల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్,ఆంగోత్ వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్లపు సుధాకర్ పిట్టల వెంకన్న, ఎస్.కె మన్సూర్, ఎస్డి కాజా, జక్కుల మల్లయ్య, మాలోత్ కిషన్. కట్ల కృష్ణయ్య, గంధసిరి జ్యోతిబాసు తదితరులు పాల్గొన్నారు

బీజేపీ నేతల అక్రమ అరెస్ట్ సిగ్గు చేటు..

తొర్రూర్, ఆగస్టు 11(మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ముందు యువతకు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ రోజు తొర్రూర్ లో పోలీసులు బిజెపి శ్రేణులను ముందస్తు అరెస్టు చేసి తర్వాత సొంత పూచికత్తు పై విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూలక్షలాది మంది పోరాడి, వందలాది మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న స్వరాష్ట్రంలో 10 ఏళ్ళు అవుతున్నా, ఉద్యోగ నియామకాలు లేక, నిరుద్యోగ భృతిపై ఎటువంటి నిధులు, ప్రకటన చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ వైఖరి, నిరుద్యోగుల పట్ల తెలంగాణ రాష్ట్ర వివక్షా విధానాలను ప్రతీ ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు అని తెలిపారు.ఎన్నికల్లో యువత కు ప్రతినెలా చెల్లిస్తామని హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి రూ' 3,016, చొప్పున ఇప్పటివరకు 56 నెలల మొత్తం 1,68,896 రూపాయల మొత్తా న్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఖీఖ్కిఖిఇ బోర్డ్ నోటిఫికేషన్లు, పరీక్షల, నియమాలను తప్పుల తడక మార్చి నిరుద్యోగుల, యువకుల తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేసిన ఖీఖ్కిఖిఇ చైర్మన్‌ను సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు.లక్షలాదిమంది నిరుద్యోగ అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్2 పరీక్షను 3 నెలల సమయం ఇచ్చి తరువాత పరీక్ష నిర్వహిం చాలని ప్రభుత్వాన్ని కోరారు.త్వరలో రాష్ట్రంలోజరగబోయే అన్ని పరీక్షలు లీకులు, తప్పులు లేకుండా, అభ్యర్థులకు సౌకర్యవంతమైన పరీక్షా కేంద్రా ల ఏర్పాట్లు చేసి పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి అని కోరారు. ఉద్యోగ నియామకాలు ఏవిధమైన అవకతవకలు, అవినీతి, పైరవీలు లేకుండా సజావుగా జరపాలని, డిమాండ్ చేశారు. టీఎస్ పీఎస్సీ కార్యా లయం వద్ద నిరుద్యోగ యువతపై ప్రభుత్వం లాఠీచార్జి చేయించడం సిగ్గు చేటని తక్షణమే లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెం డ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కేసీఆర్ రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థుల, మేధావులు,అన్ని వర్గాల ప్రజల ను నమ్మించి మోసం చేస్తున్నాడని, ఈ మోసం మరెన్ని రోజులు కొనసాగదని ప్రజలు కేసీఆర్ సర్కారుకు దిమ్మతిరిగే కౌంటర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే స్పందించి నిర్ణయం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామ ని, నిరసనలతో పాటు సెక్రటేరియట్, ప్రగతిభవన్ ని ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన బోయిన కుమార్, బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేవైఎం రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్

పెద్దవంగర, ఆగస్టు 11, (మనం న్యూస్)ః 2018 సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటివరకు ఇచ్చిన దాఖలాలు లేని కారణంగా జిల్లా కలెక్టరేట్ ముట్టడికి బిజెపి పిలుపునిచ్చారు, శుక్రవారం రోజున బిజెపి పార్టీ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా మండలంలోని బిజెపి నాయ కులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వ మాటలు కోటలు దాటాయే తప్ప నిరుద్యోగులకు భృతి అందలేదని, దానికై శాంతియుతంగా డిమాండ్ చేస్తాఉంటే బిజెపి నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు, అరెస్ట్ అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షులు బొమ్మర బోయిన సుధాకర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తలారి సోమయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించడమే బాధ్యత

- జిల్లా ఎపిడి గోవిందరావు
- కూలీలకు అన్ని వసతులను కల్పించాలిః ఎంపీపీ

పెద్దవంగర, ఆగస్టు 11, మనం న్యూస్)ః ప్రతి ఒక్క కూలికి పని కల్పించి, అన్ని విధాల సదుపాయాలు కల్పించడమే మన బాధ్యత అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, శుక్రవారం రోజున మం డలంలోని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీ సమావేశంలో ఎంపీపీ మాట్లా డుతూ ప్రజలకు పనిదినాలతో పాటు అనేక రకాల సౌకర్యాలను కల్పిం చాలని అధికారులకు సూచించారు, ఏపిడి గోవిందరావు మాట్లాడుతూ మండలములో మొత్తం 8.35 కోట్ల పనులు జరిగాయని వివరించారు, ఈ సందర్భంగా వడ్డెకొత్తపల్లి సర్పంచ్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ ప్రజలకు కూలి పని డబ్బులు పోస్టాఫీసు అకౌంట్ లో వేయాలని అధికారులను కోరగా ,అధికారులు సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధికారులు ఆదాము,యాకూబ్, ఏపీవో పార్థశారది, సర్పం చులు, ఎంపీటీసీలు, టిఏ లు,కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

సిఈఐఆర్ విధానం ద్వారా రెండు సెల్ ఫోన్‌లు లభ్యం

గార్ల, ఆగస్టు 11 (మనం న్యూస్): గార్ల మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన బూడిగ మురళి, పూసల తండా గ్రామా నికి చెందిన బాదావత్ యుగేందర్ లు ఇటివల సెల్ ఫోన్ పోగొట్టు కోగా బాధితుల ఫిర్యాదు మేరకు పోయిన సెల్ ఫోన్ ను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను శుక్రవారం బాధితులకు ఎస్సై బానోత్ వెంకన్న అందజేశారు.ఈ సంద ర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ చోరీ కి గురైన లేదా పోగొ ట్టుకున్న సెలఫోన్ ల జాడను తెలుసుకునేందుకై సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) అనే విధానాన్ని రాష్ట్ర పోలీసు శాఖ కొత్తగా ఇటివల ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు.అత్యధికంగా ఉపయోగించే ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లలో సెల్ ఫోన్ ప్రధానంగా మారిన ఈ నేపథ్యంలో సెల్ ఫోన్‌ల చోరీ, మిస్సింగ్ కేసుల సంఖ్య గణనీ యంగా పెరిగిందని,పోగోట్టుకున్న సెల్ ఫోన్ లను గుర్తించేందుకై ప్రవేశ పెడుతున్న సీఈఐఆర్ గురించి సామాన్య ప్రజలలో, గ్రామా లలో, పట్టణాలలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అన్నారు. సెల్ ఫోన్ పోయిందని ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వస్తే సంబంధిత రిసెప్షనిస్ట్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిల్ రిజిస్టర్ యాప్ లో పూర్తి వివరాలు నమోదు చేయడం ద్వారా సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవరైనా చోరి చేసిన వెంటనే సీఈఐఆర్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేస్తే దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

బిఆర్ఎస్ వివక్షా విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

గార్ల, ఆగస్టు 11 (మనం న్యూస్): లక్షలాది మంది పోరాడి వంద లాది మంది ప్రాణ త్యాగం చేసి సాధించు కున్న స్వరా ష్ట్రంలో 10 ఏళ్ళు అవుతు న్నా ఉద్యోగ నియామ కాలు లేక, నిరుద్యోగ భృతిపై ఎటువంటి నిధులు ప్రకటన చేయకుండా నిరు ద్యోగ యువతను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ వైఖరి నిరు ద్యోగుల పట్ల తెలంగాణ రాష్ట్ర వివక్షా విధానాలను బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్ తీవ్రంగా ఖండించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ భృతి 3016 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు మానుకోట జిల్లా కలెక్టరేట్ కార్యా లయ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గార్ల మండల నాయకులను పోలీసు ముందస్తుగా తెల్లవారు జామునే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో యువతకు ప్రతినెలా చెల్లిస్తామని హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి రూ. 3,016 రూపాయల చొప్పున 56 నెలల భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టి.ఎస్. పి.ఎస్.సి బోర్డ్ నోటిఫికేషన్లు పరీక్షల నియమాలను తప్పుల తడక మార్చి నిరుద్యోగులను యువకులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేసిన టి.ఎస్.పి.ఎస్.సి చైర్మన్‌ను సస్పెండ్ చేయాలని అన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగ అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్2 పరీక్షను 3 నెలల సమయం ఇచ్చి తరువాత పరీక్ష నిర్వహించాలని జరగబోయే అన్ని పరీక్షలు లీకులు తప్పులు లేకుండా అభ్యర్థులకు సౌకర్యవం తమైన పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు చేసి పరీక్షలు సక్రమంగా నిర్వహిం చాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఉద్యోగ నియామకాలు ఏవిధమైన అవకతవకలు అవినీతి పైరవీలు లేకుండా సజావుగా జరపాలన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నిరసనలతో పాటు సెక్రటేరియట్ ప్రగతి భవన్‌ని ముట్టడిస్తామని బీజేపీ తరుపున రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. అరెస్టు అయిన వారిలో బిజెవైఎం నాయకులు ఎడ్ల రాజ శేఖర్ ,మహేష్ ,కత్తి రాజేష్, దేవా, అజ్మీర రాము, ప్రధాన కార్యదర్శి వెంగలి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే కళ్యాణలక్ష్మి

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- 101 మంది లబ్ధిదారులకు రూ. 1.01 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ

ఖమ్మం, ఆగస్టు 11, (మనం బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలో కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను విడివోస్ కాలని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ పంపిణి

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తుల వద్ద అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అండగా, కళ్యాణలక్ష్మి రూపంలో మొదటగా రూ. 50,000 నుంచి మొదలు పెట్టి, రూ.75,000, నేడు లక్ష నూట పదహారు రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇదే క్యాంపు కార్యాలయంలో 300 మంది బిసి లకు ఒక్కొక్కరికి రూ. లక్ష అందజేశామని, రానున్న నెల రోజుల్లో దళితులకు దళిత బందు పథకం ద్వారా రూ.10 లక్షలు ఇవ్వనున్నామని వివరించారు. వేల మందికి ఈ కార్యాలయం వివిధ సంక్షేమ పథకాల ద్వారా కొన్ని కోట్ల రూపాయలు పంపిణి చేశామని, ఇది మాకు దేవాలయంతో సమానం అని అభివర్ణించారు. ఒకప్పుడు మహిళలు బిందెలు పట్టుకుని రోడ్ల మీద వీధి నల్లాల వద్ద పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతం అని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇంటింటికీ ఒక్క రూపాయితో నల్లా కనెక్షన్స్ ఇచ్చి, శుద్ధి చేసిన త్రాగునీరు ఇంటింటికీ అందిస్తున్నామని అన్నారు. ఒకప్పుడు బిందెలకు ఉన్న సొట్టలు నేడు మహిళల బుగ్గలపై ఉన్నాయన్నారు. ఆసరా పింఛన్లు, రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, బిసి, మైనార్టీలకు పూర్తి సబ్సిడీతో రుణాలు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేస్తుందన్నారు. రాష్ట్రం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకంగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 8527 చెక్కులకు గాను రూ. 80.34 కోట్ల విలువైన చెక్కులను పంపిణి చేసినట్లు మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ లో 84, రఘునాథపాలెం మండలం 17 మొత్తం 101 మంది లబ్ధిదారులకు గాను రూ. 1.01 కోట్ల విలువైన చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో మంత్రి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సరళాదేవికి కాంగ్రెస్ నివాళి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల

ఖమ్మం, ఆగష్టు 11, (మనం న్యూస్): ఖమ్మం నగరంలో గురువారం మృతిచెందిన మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ వైఆర్‌కె సతీమణి సరళా దేవి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, పాలేరు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర ఓబిసి నాయకులు వడ్డెబోయిన నరసింహారావు ,మాజీ మధిర ఏఎంసి చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వనం బాబు (ప్రదీప్త చక్రవర్తి),సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్టాభి, తాల్లూరి హనుమంతరావు, బొలిశెట్టి నాగేశ్వరావు, బెడద సత్యనారాయణ, సాదె శంకర్, దేవత్ శంకర్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు ముువ్వా పద్మావతి-రంగయ్య పురస్కారాల ప్రదానం

- ప్రముఖ కవులు ఖాదర్ మొహియుద్దీన్, కె.శ్రీనివాస్‌కు పురస్కారాలు
- ఆనందాచారికి ఆవంత్స సోమసుందర్ పురస్కారం
- యువ కవులకు నవస్వరాంజలి పురస్కారాలు
- 4 పుస్తకాలు ఆవిష్కరణ

ఖమ్మం, ఆగష్టు 11, (మనం న్యూస్) : ముువ్వా పద్మావతి - రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేటి శనివారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని ముువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముువ్వా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా 2021 ఏడాదికి గాను ఖాదర్ మొహియుద్దీన్‌కు, 2022 ఏడాదికి గాను కె.శ్రీనివాస్‌కు పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఆవంత్స సోమసుందర్ పురస్కారాన్ని కె.ఆనందాచారికి అందించనున్నట్లు తెలిపారు. 2022 నవస్వరాంజలి పురస్కారాలను సుంకర గోపాల్, ఎల్. లహారి, గూండ్ల వెంకటనారాయణ, లావణ్య సైదీశ్వర్, స్ఫూర్తి కందివనం, ఎస్.విద్యాసాగర్, రూపా రుక్మిణి, మహ్మద్ గౌస్, షేక్ రిజ్వానాకు అందించనున్నట్లు తెలిపారు. ఇదే సభలో అనితరుడు (ముువ్వా శ్రీనివాసరావు కవితాంతరంగ విశ్లేషణలు 366), దృశ్యం(576 మెగా ఫిక్సెల్), సమాంతర ఛాయలు కన్నడ అనువాదం లక్కూరు ఆనంద, హిందీ అనువాదం శాంతసుందరి పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఆచార్య కొనకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగే ఈ సభకు కె.శివారెడ్డి, నగ్నముని, అల్లంనారాయణ, జూలూరి గౌరీశంకర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే మెచ్చాకు గౌడ కులస్తుల వినతి

దమ్మపేట, ఆగష్టు 11, (మనం న్యూస్) : మండలంలోని గౌడ కులస్తులు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి మద్యం టెండర్ గురించి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుకాణాలలో రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా, దమ్మపేటలోని ఐదు మద్యం షాపులలో కెటిజి039 షాపును గౌడ కులస్తులకు కేటాయించారని, దీనికి టెండర్లు వేయడం గురించి మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులందరూ కలిసి టెండర్ వేయాలని తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఈ నెల 7న దమ్మపేటలోని గౌడ సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశమై ఈ మేరకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఎవరు బినామిలుగా టెండర్ వేయవద్దని, ఐదు మండలాల్లోని గౌడ కులస్తులందరూ కలిసి ఒకటే టెంటర్ వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ షాపు తమకు దక్కేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగ ప్రసాద్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, యార్లగడ్డ శ్రీనివాసరావు, చిట్టిబాబు, మిడత లక్షినారాయణ, చిలుకుబత్తుల ఏసుబాబు, భరద్వాజ రాంబాబు, శ్రీను, రామారావు, కందిమళ్ళ సర్వేశ్వరరావు, సింహాద్రి సాయి, మట్టా మధు, మిద్దే లక్ష్మణరావు, సింహాద్రి దాసు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

కావ్య హాస్పిటల్స్ డా.కావ్యచంద్ యలమూడికు అరుదైన పురస్కారం

ఖమ్మం, ఆగష్టు 11, (మనం న్యూస్): మహిళా రంగంలో స్ఫూర్తిదాయకం ఉన్నందుకు గాను , వైద్యరంగంలో చేస్తున్న విశేషమైన సేవలకు గాను షెస్ఫ్లాష్ ఆర్గనైజేషన్ , ఢిల్లీ తరుపున టాప్ 5జాబితాలో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సిఇఓ డాక్టర్ కావ్యచంద్ యలమూడికి ఉమెన్ ఎక్సిలెన్స్ అండ్ చేంజ్ మేకర్స్-2023 అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి, సిబ్బంధితో పాటు పలువురు కావ్యచంద్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

రెవిన్యూ అంశాలను పెండింగ్‌లో ఉంచొద్దు

- 58 జిఓ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి
- గృహలక్ష్మీ పథకానికి 78467 దరఖాస్తులు
- తహశీల్దార్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 11, (మనం బ్యూరో): రెవిన్యూ సంబంధ అంశాలపై పెండింగ్ లేకుండా తహశీల్దార్లు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లతో జీవో 58, 59 అమలు, గృహాలక్షి పథక దరఖాస్తుల పరిశీలన, సాంఘీక సంక్షేమ స్థలాల పట్టాల పంపిణీ, ధరణి మాడ్యూల్‌కి సంబంధించి దరఖాస్తుల పరిష్కారం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జీవో 58 క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వే నెంబర్ల ప్రకారం గూగుల్ ఎర్త్ లో టైం ఇమేజ్ డౌన్లోడ్ చేయాలని, ఆ ప్రకారం ఎప్పటి నుంచి పొజిషన్లో ఉన్నది చూడాలన్నారు. రోజువారి తనిఖీల లక్ష్యాలు పెట్టుకొని త్వరగా పరిశీలన పూర్తి చేయాలన్నారు. జీవో 59 ద్వారా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి, మొదటి విడతలో జారీచేసిన నోటీసులకు గాను డిమాండ్ మొత్తం వసూలుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. రెండో విడత డిమాండ్ నోటీసుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని, డిమాండ్ త్వరగా చెల్లించేలా అవగాహన చేయాలని అన్నారు. గృహాలక్షి పథకం క్రింద ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి 11150, పాలేరుకు సంబంధించి 13712, సత్తుపల్లికి సంబంధించి 19192, మధిరకు సంబంధించి 16138, వైరా కు సంబంధించి 16295, ఇల్లందు నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని కామేపల్లి మండలంలో 1979, మొత్తంగా 78467 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. అన్ని దరఖాస్తులు క్రోడీకరించి, ఎక్సెల్ షీట్ లో దరఖాస్తుదారుల వివరాలతో వెంటనే జాబితా తయారుచేయాలని ఆయన తెలిపారు. సాంఘీక సంక్షేమ ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టాల పంపిణీకి చర్యలు వేగం చేయాలన్నారు. గుర్తించిన గ్రామాల్లో ప్లాట్లను అర్హులకు అందజేయాలన్నారు. ధరణి మాడ్యుళ్లకు సంబంధించి ఫార్మాట్ లు ఇవ్వడం జరిగిందని, అట్టి ఫార్మాట్ లో ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు ఆమోదించబడినట్లు, కంట్రోల్ టేబుల్ నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ఇఆర్వో నెట్‌లో ఏఇఆర్వోలు లాగిన్ అయి, ప్రతి రిపోర్ట్ ను పరిశీలించాలన్నారు. వారానికి ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులకే బీసీ రుణాలు



- అర్హులకు అందని ప్రభుత్వ పథకాలు
- రాబోయేది ప్రజల ప్రభుత్వం
- ధర్నాకు మద్దతుగా బాలాజీ నాయక్

కారేపల్లి, ఆగస్టు11, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బీసీ రుణాలు అర్హులను కాదని బిఆర్ఎస్ నాయకులకి ఇచ్చారని, ఈ తెలంగాణ ప్రభుత్వంలో అర్హులు ఎవరికి పథకాలు దక్కడం లేదని తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద బీసీ రుణాలలో అన్యాయం జరిగిందని వడ్డెర కులస్తులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బాలాజీ నాయక్ మద్దతు తెలిపారు. దొంగ బాలాజీ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రాబోయేది ప్రజల ప్రభుత్వమన్నారు. కుల వృత్తులు చేసుకునే అర్హులకు రుణాలు ఇవ్వాల్సి ఉందని, ప్రస్తుత పరిస్థితి టిఆర్ఎస్ నాయకులు ఎవరి పేరు చెబితే వాళ్ళకి ఇచ్చే విధంగా ఉందన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో ఎంత మాత్రం సరైనది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించి ఉంటే తెలంగాణ వచ్చేదా అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే లబ్ధి చేకూరిందని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వంతో ఒరిగిందేమీ లేదన్నారు. మండలంలో వడ్డెర కులస్తులకు బీసీ బందులో ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం విచారకరమని , పరిస్థితి ఇలాగే కొనసాగితే, తాము వారి పక్షాన నిలబడి, న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు . అనంతరం వడ్డెర కులస్తులతో కలసి ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్ర ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ షేక్ అప్సర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, మండల నాయకులు సురేందర్ మనియార్, షేర్ పాషా, సముద్రాల వీరన్న, రవి, యువ నాయకులు రఘు, వినయ్, ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య, ప్రేమ్ చంద్, గంగారం తండా గ్రామ అధ్యక్షుడు నునావత్ నందులాల్, తమ్మిశెట్టి యాలాద్రి, ఉప్ప తల భద్రయ్య, చల్ల కృష్ణ, చల్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లిష్టమైన సమయంలో ప్రాణాలు కాపాడిన ఏరియా ఆసుపత్రి వైద్యులు

- ఆపరేషన్ జరిగిన మహిళకు తీవ్ర అస్వస్థత
- కొన్ని గంటల్లో ప్రాణం పోతుందనుకుంటున్న సమయం
- విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న వైద్యులు...
- అభినందిస్తున్న ప్రజలు, కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు

భద్రాచలం, ఆగస్టు 11, (మనం న్యూస్) ప్రాణాపాయ పరిస్థితిలో ప్రాణాలను కాపాడటం వైద్యులు ఎప్పుడు చేస్తూనే ఉన్నారు. వీరి సేవలను ప్రజలు ఎప్పుడు గుర్తు పెట్టుకునే ఉన్నారు. ప్రాణాపాయ పరిస్థితి అనేది రోగి ఉన్న పరిస్థితి బట్టి అప్పటికప్పుడు చేసే వైద్యం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం వేముకుంట గ్రామానికి చెందిన యాసం రుక్మిణి గత నెల 29న పాల్వంచ లో ఆపరేషన్ చేయించుకుంది. ఆపరేషన్ సక్సెస్ అయింది. వైద్యులు రుక్మిణి ని డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లిన రుక్మిణి 1వ తేదీ ఉదయం గం 3:30 నిమిషాల సమయంలో తీవ్రమైన తలనొప్పి ,శ్వాస అధికంగా తీసుకోవటం, బిపి 70/30 ఉండటంతో పాల్వంచ వైద్యులు భద్రాచలం ఏరియా వైద్యశాలకు రిఫర్ చేశారు. భద్రాచలం ఏరియా వైద్యులు సూపర్నెంట్ రామకృష్ణ, డాక్టర్ జగదీష్ పరిస్థితిని గమనించి వెంటనే ఐసీయూలో అడ్మిట్ చేసి బిపి, ఆక్సిజన్ పెరిగేందుకు వైద్యం ప్రారంభించారు. క్లిష్టమైన పరిస్థితి ప్రాణాపాయ, వైద్యం అందించాలని ఉన్న పరీక్షలు చేసేందుకు సమయం పడుతుంది. ఫలితాలు రావడానికి కూడా సమయం పడుతుంది. వైద్యులలో ఆందోళన. వెంటనే సమస్య తీవ్రతను గుర్తించారు. ఊపిరితిత్తుల నరాల్లో రక్తం గడ్డకట్టకపోయి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా మారింది .హైదరాబాద్ రిఫర్ చేయాలా ! చేస్తే పేషెంట్ పరిస్థితి విషమంగా ఉంది. ఖమ్మం వెళ్లే దారిలో ఏదైనా జరగవచ్చు. డాక్టర్ జగదీష్ పర్మోలాలజిస్ట్ ధైర్యం చేసి చికిత్స ప్రారంభించారు. సమాచారాన్ని ముందుగా డియం యచ్ఓ శిరీష, డిసియచ్ ఓ రవిబాబుకి అందించారు. వారు అన్ని విధాలుగా సహకారాన్ని అందించారు. వెంటనే భద్రాచలం ప్రవేట్ వైద్య శాల కిమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి తేజ, మిమ్స్ డాక్టర్ రోశయ్యలు ఫ్రీగా ట్రీట్ మెంట్ అందించారు. ఒక మహిళ ప్రాణాలను కాపాడిన ఏరియా వైద్యశాల వైద్యులు రామకృష్ణ ,జగదీష్, సాయి తేజ, రోశయ్యను పట్టణ ప్రజలు, పేషంట్ బంధువులు ,వైద్యశాఖ అధికారులు అభినందించారు.

ఫారెస్ట్ అధికారుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఆదివాసీ మహిళలు

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 11, (మనం న్యూస్) : అశ్వారావుపేట మండలం వాగోడ్డుగూడెం గ్రామ ఆదివాసి మహిళలు తమని ఫారెస్ట్ అధికారులు రేంజర్ అనేక ఇబ్బందులు గురి చేస్తూ ఉద్దేశపూర్వకంగానే తమ భూముల నుంచి తమను ఖాళీ చేయాలని చూస్తున్నారని, వారిపై కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. వాగొడ్డుగూడెం గ్రామం ఆదివాసీలకు చట్ట ప్రకారంగా సర్వే చేసి హక్కుల నిర్ధారించాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని దిక్కరిస్తూ తమను ఖాళీ చేసేందుకు రేంజర్ చూస్తున్నారని తెలిపారు. రేంజర్, వారి సిబ్బంది మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళలు కొర్స సునీత, సరియం వీరమ్మ, కోరి తిరుపతమ్మ, కొర్సా సావిత్రి, కోర్సా వెంకటేష్, కుంజా పార్వతి తదితరులు ఉన్నారు.

రుణాల ఎంపికలో వడ్డెరలకు అన్యాయం

- ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య

కారేపల్లి, ఆగస్టు 11, (మనం న్యూస్): ప్రభుత్వం కుల వృత్తులకు అందజేస్తున్న రుణాల ఎంపికలో ఎంపికలో తమకు అన్యాయం జరిగిందని మాణిక్యారం ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట వడ్డెర కులస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి మాణిక్యారం గ్రామపంచాయతీ ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య మాట్లాడుతూ కుల వృత్తుల లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరిగిందని, వడ్డెర కులానికి చెందిన ఒక్కరిని కూడా లబ్ధిదారుల ఎంపికలో ఎంపిక చేయకపోవడం దారుణమన్నారు. బీసీ రుణాలు వస్తాయి తను చేస్తున్న కులవృత్తిని మరింత అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందామనుకున్నా వడ్డెరలకు ఈ ఎంపిక తీరని అన్యాయం చేకూర్చిందన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం జరగాలని, లేకపోతే ధర్నాను ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వడ్డెరల ధర్నా కార్యక్రమానికి వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ నాయక్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి పార్వతి అచ్చయ్య, ఉప్పతలభద్రయ్య, చల్లా నాగేష్, చల్లా కృష్ణ, మల్లమ్మ, యాలాద్రి, తో పాటు పలువురు వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

21వ వార్డు నందు మొక్కల పంపిణీ

మధిర, ఆగస్ట్ 11, (మనం న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు నందు ఆ వార్డ్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో కమిషనర్ అంబటి రామదేవి పాల్గొన్నారు. దీనిలోని భాగంగా 21వ వార్డులో మొక్కలు పంపిణీ నీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని ముందు తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం అని చెప్పటం జరిగినది.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు యార్రగుంట రమేష్, మెప్మా ఆర్ పీ, అంగన్వాడీ టీచర్, వార్డు సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని ఆందోళన

- శ్రమకు తగ్గ వేతనం లభించని పరిస్థితి
- పలు సమస్యలతో సతమతం అవుతున్న రెండవ ఏఎన్ఎంలు
- సంవత్సరాల తరబడ పని చేస్తున్న లభించని ఫలితం
- ఏఎన్ఎంలను అణచివేయాలని చూస్తున్నా ప్రభుత్వం
- ఈనెల 16 నుండి సమ్మె బాట పట్టనున్న ఏఎన్ఎంలు

నల్గొండ, ఆగస్టు 11. (మనం ప్రతినిధి): వైద్య ఆరోగ్యశాఖలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న రెండవ ఏఎన్ఎంల పరిస్థితి ప్రస్తుతం ఘోరంగా మారింది. ఆరోగ్య రక్షణ విషయంలో చురుగ్గా పనిచేసే ఏఎన్ఎంలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. రోజంతా పని చేసిన శ్రమకు తగ్గ ఫలితం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో 1500 ఏఎన్ఎంల పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న పోస్టుల్లో తమను నియమించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంతో రెండో ఏఎన్ఎంలు ఆగ్రహానికి గురయ్యారు. నోటిఫికేషన్‌లో వేసిన పోస్టులలో తమను నింపాలని రెండవ డిమాండ్ చేస్తున్నారు. ఈ దిశగా ఈ నెల 16వ తేదీ నుండి సమ్మె చేయడానికి రెండవ ఏఎన్ఎం లు సిద్ధమవుతున్నారు.

సమ్మె బాట పట్టనున్న ఏఎన్ఎంలు

వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్నా ఏఎన్ఏంలు రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. గత 20 సంవత్సరాలుగా కూడా చాలిచాలని వేతనాలతో పనిచేస్తూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నల్లగొండ జిల్లాలో 2008 సంవత్సరంలో 270 మంది రెండవ ఏఎన్ఎంలను రిక్రూట్ చేసుకున్నారు. వీరంతా జిల్లాలోని 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్నారు. దాదాపుగా 15 సంవత్సరాల నుండి మొదటి ఏఎన్ఎంలతో సమానంగా రెండవ ఏఎన్ఎంలు చేసినా వారికి సరైన వేతనం లభించడం లేదు. రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్టు బేసిగ్గా చేరినప్పుడు వీరికి వేతనం 4200 ఇచ్చేవారు. 2017 సంవత్సరంలో వీరి వేతనాన్ని 25000 రూపాయలకు పెంచారు. వేతనాలు ఇవ్వడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తమపై వివేక్ష చూపుతుందని ఏఎన్ఎంలు ఆరోపిస్తున్నారు. ఖాళీగా ఉన్నా ఏఎన్ఎం పోస్టులలో తమను భర్తీ చేయాల్సింది పోయి పోయి వేరే నోటిఫికేషన్ వేయడం ఏందని వారు ప్రశ్నిస్తున్నారు. ఏఎన్ఎంలు తమను ప్రభుత్వం రెగ్యులర్ చేస్తానని చెప్పి చేయకపోవడంతో వారు రోడ్డున పడే అవకాశం ఏర్పడింది.

ఎలు డిమాండ్లపై సమ్మె చేస్తున్న ఏఎన్ఎంలు

ఏఎన్ఎంలు న్యాయమైన అనేక రోజుల నుండి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఏఎన్ఎంలు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీమా సౌకర్యం కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ఏఎన్ఎంలు కోరుతున్నారు. ప్రమాదవశాత్తు ఏఎన్ఎమ్‌లు మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

ఏఎన్ఎం లను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వం

ఏఎన్ఎం లు తమ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల చేపట్టిన చలో అసెంబ్లీ ముటాడి కార్యక్రమంలో ప్రభుత్వం పోలీసులు చేత వారిని అరెస్టు చేయించి లాటి చార్జి చేయించడం సరికాదని ఏఎన్ఎం లో వాపోతున్నారు. అరెస్టులకు నిరసనగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఏఎన్ఎంలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. 16 సంవత్సరాల నుండి తాము కష్టపడి పని చేస్తూ ఉన్నా కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరించడంతో ఈనెల 16 నుండి సమ్మెలోకి వెళ్లాలని ఏఎన్ఎంల సంఘం నిర్ణయించింది.

సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి

ఏఎన్ఎంల సంవత్సరాల ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ఆరోగ్యశాఖలో వారు గత 16 సంవత్సరాల నుండి పనిచేస్తూ సేవలు అందిస్తున్నారు. అయినా ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. పెరిగిన ధరలతో పోలిస్తే వారికి ఇచ్చే వేతనం చాలా తక్కువ అని చెప్పాలి. ఉన్న వారిని.పర్మిట్ చేయకుండా కొత్త కొత్త నోటిఫికేషన్ వేయ డం సరికాదు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సిహెచ్ మమత, ఏఎన్ఎం

ఏఎన్ఎంలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. మొదటి ఏఎన్ఎంలతో సమానంగా 2వ ఏఎన్ఎంలు పనిచేస్తున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు. సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు మహిళలు అని కూడా చూడకుండా అరెస్టు చేయడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి.

ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదు : ఎస్ పద్మ రెండో ఏఎన్ఎం

ప్రభుత్వం పట్టించుకునేంతవరకు తమ పోరాటం ఆగదు. సమస్యల పరిష్కారం కోసం మానవహారం ధర్నాలు రాస్తారోకోలు చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వంలో చలనం రాలేదు. ఏఎన్ఎంలు ఆరోగ్యశాఖలో అనేక సంవత్సరాలు నుండి కష్టపడి పనిచేస్తున్న సరైన వేతనం లభించడం లేదు.

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

గుండాల, ఆగష్టు 11. (మనం న్యూస్): మండలంలోని అనంతారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు శుక్రవారం రోజున టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లోని ప్రజలకు బిర్లా ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి సైనికులుగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం గుట్ట మండల అధ్యక్షుడు కానుగ బాలరాజ్ గుండ్లపల్లి భరత్ అనంతరం గ్రామ సర్పంచ్ డెన్నిస్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజరత్నం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు సోమ నరసయ్య స్వామి సంపత్ వహీద్ యాదయ్య బాలరాజు మల్లయ్య బొంగు రాములు తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల, ఆగష్టు 11. (మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన పాలడుగు అరవింద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు శుక్రవారం రోజున అతని స్నేహితులు పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు

విజయా డెయిరీ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా

దామరచర్ల, ఆగష్టు 11. (మనం న్యూస్) : దామరచర్ల మండల కేంద్రం లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాడి రైతులకు విజయ డెయిరీ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా, అవగాహనా సదస్సును మిర్యాలగూడ శాసన సభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావుచ రాష్ట్ర డెయిరీ డెవెలప్ మెంట్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ సోమ భరత్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ యానిమల్ హస్బెండరీ అండ్ ఫిషరీస్ విజయ డైరీ ఎండి ఆధార్ సిన్హా , నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ సంపత్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ నందిని రవితేజ, జడ్పీటీసీ లలిత హాథిరామ్, వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, యూసుఫ్, దారగాని వెంకటేశ్వర్లు, సిద్దయ్య, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, పాచు నాయక్, కిషన్ నాయక్,ఎంపీడీఓ జానయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చడాన్ని అడ్డుకుంటున్నారు

సూర్యాపేట టౌన్ ఆగస్టు 11. మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని 16వ వార్డు శ్రీ బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నందు గల రహదారి గుంతలను బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు సహకారంతో పూడ్చడాన్ని మున్సిపల్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర నాథ్ శుక్రవారం ఆరోపించారు. ఈ సందర్భంగా ఈ నెల 13న ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణమాసం బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుందని, అయితే ఖమ్మం క్రాస్ రోడ్డు భారత్ పెట్రోలీయం బంక్ నుండి ముత్యలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో మట్టి రోడ్డు కావడంతో గుంతలు విపరీతంగా ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, వాహానాదారులు ప్రమాదాలు జరగటంతో గాయాలపాలు అయ్యారని, ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించబోయే బోనాల వేడుకకు ఎక్కువ మొత్తంలో భక్తులు ఇక్కడికి వస్తుంటారని, వారికి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రహదారిని మొరం మట్టితో గుంతలను పూడుస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఇది నచ్చని కొందరు, మున్సిపల్ కమీషనర్, ఎఈలు తాను చేసే పనికి పర్మిషన్ లేదని పోలీసులతో అడ్డుకుంటున్నారని, భక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గుంతలను పూడుస్తున్నానని, దీనిని కొందరు రాజకీయం చేస్తున్నారని విలేకరుల సమావేశంలో వాపోయారు. ఎన్నిసార్లు ఈ రోడ్డు గురించి అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో తామే సొంత ఖర్చులతో వేయిస్తున్నామని పేర్కొన్నారు. ఎఈని వివరణ కొరగా రోడ్డును గుంటలు లేకుండా, భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కాని మన్మధరెడ్డి, మల్సూర్, ధనుంజయ్, పరిపూర్ణ, శివ, గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భూదాన్ పోచంపల్లికి కేటీఆర్ రాక

భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 11 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పురపాలక మరియు ఐటి జౌలీ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోకి నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకై మరియు చేనేత కార్మికులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నూతన నేతన్న విగ్రహం ఆవిష్కరణకు రావడంజరుగుతుంది.

గుండెపోటుతో మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య మృతి

వలిగొండ, ఆగస్టు 11 (మనం న్యూస్): మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య(72) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి నరసయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇటీవల సోమవారం దైవదర్శనాలకు వెళ్లారు. గురువారం రాత్రి తిరుపతిలో ఒక రూమును అద్దెకి తీసుకొని ఉన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి దేవస్థానంలో దర్శనం చేసుకున్న తర్వాత స్వగ్రామానికి రావాల్సి ఉంది కానీ ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో అనుకోకుండా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఈ విషయం వలిగొండకు చేరడంతో మండల ప్రజలు విషాదంలో మునిగిపోయారు. నరసయ్య 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగాడు. అతనికి గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి తో మంచి సత్సంబంధాలు ఉండేవి. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒకరికి కూడా తుమ్మల నరసయ్య సుపరిచితుడు అంతేగాక ఆయన రాజకీయాలలో తిరుగులేని వ్యక్తిగా కొనసాగాడు. ఆ రూర్ సర్పంచ్‌గా నాలుగు పర్యాయాలు ఎన్నికై రికార్డ్ సృష్టించాడు. అంతేగాక ఆయన సతీమణి ఒకసారి వలిగొండ మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఆ తరువాత తుమ్మల నరసయ్య కూడా ఒకసారి ఎంపీపీగా ఎన్నికై మండ లంలో సేవలందించాడు. నరసయ్య మొదటి నుండి ఎదురులేని నాయకునిగా కొనసాగాడు. నరసయ్య సొంత గ్రామం నర్సాయ గూడెం అయినప్పటికీ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప ట్టున్న నాయకుడు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొన సాగుతూ తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లేవాడు. అంతేగాక దివంగత మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్ము పాపయలతో కూడా సన్నిహితంగా ఉండేవారు. కాగా ఇటీవల పది రోజుల క్రితం తుమ్మల నరసయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏది ఏమైనా నరసయ్య మండలంలో తనదైన శైలిలో రాజకీయాలలో పాచికలు కలిపేవాడు. గుండెపోటుతో మరణించాడు అన్న వార్త తెలియగానే మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరసయ్య అంత్యక్రియలు శనివారం స్వగ్రామంలో జరగనున్నాయి.

కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మించాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్

అడవిదేవులపల్లి, ఆగస్టు 10, (మనం న్యూస్) : వాణిజ్య, వ్యాపార సముదాయలతో సహా రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే సత్రశాల వద్ద ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల మధ్య ప్రవహిస్తున్న కృష్ణ నది పై బిడ్జిని నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్ అన్నారు.ఈసందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్ మాట్లాతూ నల్లగొండ జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ అడవి దేవుల పల్లి మండలం అభివృద్ధి చెందాలంటే గ్రామ పరిది శివారు సమీపంలో గల సత్రశాల వద్ద కృష్ణానది ప్రవహిస్తుందని నదిపై బ్రిడ్జి నిర్మించడం వల్ల మండల కేంద్రం వాణిజ్య వ్యాపారాలతో పాటు రెండు రాష్ట్రాల మధ్య ప్రజా సంబంధాలు ఏర్పడి మరింత అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు.దీనితో మండల కేంద్రంలో రైతులు వాణిజ్య వ్యాపారులు ఇలా అన్ని రకాలుగా మౌలిక వసతులు వనకూరిఆర్థికంగా బలపడతారని అన్నారు. బిడ్జి నిర్మొచాలని మండల ప్రజలు ప్రస్తుత ప్రభుత్వప్రజా ప్రతినిధుల దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్లినా సమస్య తీరలేదని అన్నారు.కావున రానున్న ప్రభుత్వంలోఐనా బ్రిడ్జి నిర్మాణానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి బిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారని తెలిపారు. కృష్ణా నదిపై వంతేనలేక తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర రాష్ట్రాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని . రెండు రాష్ట్రాలు పక్కపక్కనే ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు వంతెన నిర్మించడానికి పూనుకోలేదని ఆవేదన వ్యక్తం చేసినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కృష్ణా నదిపై టేయిల్ పాండ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి దీనిపై రోడ్డు మార్గం కోసం బ్రిడ్జిని నిర్మించినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ప్రాజెక్టుపై రెండు రాష్ట్రాలు సమాన హక్కులను కలిగి ఉన్నాయి ప్రస్తుతం ఈ ప్రాజెక్టుపై నిర్మించిన రోడ్డు మార్గం గుండా ద్విచక్ర వాహనాలు ఆటోలకు మినీ వాహనాలకు ప్రవేశం కల్పించినారు. బస్సులకు లారీలకు భారీ వాహనాలకు ప్రవేశం కల్పించలేదని అన్నారు . కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు చేస్తే బస్సు సౌకర్యంతో పాటు ఇతర వాహనాల రాకపోకలు కొనసాగుతుండడం వలన తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు వాణిజ్య సంబంధాలు మెరుగుపడటంతో పాటు అడవిదేవులపల్లి మండల సమీపాన ఉన్న సత్రశాల వద్ద కొలువై ఉన్న బౌద్ధమగుళ్ల తో పాటు కృష్ణా నదిపై అవతలఆంధ్ర ప్రాంతాలలో ఉన్న పుణ్యక్షేత్రాలు దైవస్తకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. దితో పాటు ఈ మార్గంగుండా హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి నుండి మాచర్ల, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు రవాణా మార్గం చాలా దగ్గర ఉండడంతో ప్రయాణ వ్యాయాసం తగ్గుతుందని తెలిపారు.కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు చేస్తే వాణిజ్య సంబంధాలు, వ్యాపార సంబంధాలుతో పాటుఆంధ్ర ప్రాంతాలతో పాటు మన ప్రాంతాల్లో ఉన్న అన్ని రంగాలు మెరుగు పడి అభివృద్ధి చెందుతుందని మండల కేంద్ర ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మండల కేంద్రానికి ఆంధ్ర ప్రాంతం దగ్గరగా ఉండటంతో మన ప్రాంత రైతాంగం విత్తనాల కోసం, ఎరువుల కోసం ఎక్కువ శాతం మంది ఆంధ్రాకు వెళ్లడం అక్కడి నుంచి కొనుగోలు చేసుకుని రావడం జరుగుతుండడంతో అన్నివేళలా రాకపోకలకు రోడ్డు సౌకర్యం ఉంటే బాగుంటుదాని రైతులతో పాటు వ్యాపారస్తులు కోరుతున్నారని అన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలకు ప్రజా సంబంధాలు ఎక్కువే ఉండడంతో సరిహద్దుల్లో అడవిదేవులపల్లి పరిసర ప్రాంత ప్రజలకు వ్యాపార సంబంధాలతో పాటు వివాహ సంబంధాలు చాలా మెరుగు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ పరిసర ప్రాంతాలకు అవతల ఉన్న ఆంధ్ర ప్రాంతాల వారికి బంధుత్వాలు అధికంగా ఉండటంతో వీరు ఈ నదిపై ప్రయాణం సాగిస్తూ ఉంటారు కొత్త వంతెన నిర్మాణం చేపడితే బస్సు సౌకర్యాలు ఏర్పడడం వలన వాణిజ్య వ్యాపార రైతాంగ సంబంధాలు మరింత బలపడతాయని చాలామంది ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సత్రశాల వద్ద కృష్ణా నదిపై వంతెన నిర్మాణం చేపట్టడం ప్రజా అవసరం కావున నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ నాయకులకు, అధికారులకు విన్నవించుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు.వంతెన నిర్మాణంతోపాటు మండల కేంద్ర ప్రజలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక లాభాలు చేకూరి తదితర ప్రాంతాలకు రోడ్డు మార్గం ద్వారా దగ్గరవుతుందని దీని ద్వారా వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతు విద్యా, వైద్య రంగాలు మరింత అభివృద్ధి బాటలో నడుస్తాయని మండల ప్రజల తరపున కోరుతున్నానని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నామని తెలిపారు.

క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి

హుజూర్‌నగర్, ఆగస్టు 11. మనంన్యూస్: క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని సీనియన్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం న్యాయస్థానంలో నిర్వహిస్తున్న ఆటల పోటీల ప్రారంభించి మాట్లాడుతూ... బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం క్రీడలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. క్రీడలు స్నేహభావంతో ఆడాలే తప్ప శుత్రుత్వ భావాన్ని పెంచుకోవద్దన్నారు. ఆటలలో ఓడిన వారు నిరుత్సాహపడకుండా మరొకసారి గెలుపుకు బాటలు వేసుకోవాలన్నారు. తాను కూడా జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌తో కలిసి ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహకులు కాల్వ శ్రీనివాస్, మద్దుల నాగేశ్వర్‌రావు, ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు నర్సింహారావు, న్యాయవాదులు రవికుమార్, సత్యనారాయణ, బాలకృష్ణ, సైదులు, వీరయ్య, అంజయ్య, నాగేష్‌రాథోడ్, వెంకటేష్‌నాయక్, గోపినాథ్, లతీఫ్, వెంకట్‌రెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, రంజాన్‌భాష, సురేష్, నాగార్జున, శ్రీనివాస్‌రావుపాల్గొన్నారు.

కోనసీమను తలపించేలా పాలమూరు

- హైదరాబాద్-అలంపూర్ వరకు పచ్చదనం
- 'పాలమూరు-రంగారెడ్డి' రిజర్వాయర్ పనులు పరిశీలన
- పాలమూరు కష్టాలు తీర్చిన సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : రాబోయే పదేళ్లల్లో కోనసీమను తలపించేలా పాలమూరు అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోత పథకం పనులను అధికారులతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రతికూల పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును తీసుకెళ్లడం అనితర సాధ్యమైన పని సిఎం కేసిఆర్‌కే సాధ్యమైందని అన్నారు. పాలమూరు కష్టాలు తీర్చిన సిఎం కేసిఆర్‌కు మంత్రి ధన్యవాతాలు తెలిపారు. ఇప్పటికే నార్లాపూర్, ఏదులలో పంపుల పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు అనుమతుల కోసం ఆగిపోయాయని అన్నారు. సిఎం కేసిఆర్ సుదీర్ఘ ప్రయత్నాలతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు లభించాయని తెలిపారు. ఎన్ని ఆటంకాలు ఇచ్చినా ఇప్పటికే 85 శాతం పనులు పూర్తై త్వరలో నీళ్లివ్వడానికి సిద్ధమయ్యామని చెప్పారు. సిఎం కేసిఆర్ సంకల్ప బలంతోనే ఈ పథకం పూర్తి అయ్యిందన్నారు. రాబోయే పదేళ్లల్లో పాలమూరు కోనసీమను మరిపిస్తుందని, హైదరాబాద్ నుండి అలంపూర్ వరకు దారి పొడవునా పచ్చదనం పరుచుకుంటుందన్నారు. కాళేశ్వరం పంపుల సామర్థ్యం 139 మెగావాట్లు అని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపల పథకం పంపుల సామర్థ్యం 145 మెగావాట్లు, ఒక మోటారు ఒక లక్షా 96,500హార్స్ పవర్, రోజుకు 2టిఎంసిల నీళ్లు ఎత్తిపోసేలా పనులు ఉన్నాయన్నారు. నార్లాపూర్ అంజనగిరి రిజర్వాయర్ వద్ద 145 మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపులు, రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 11 కిలో మీటర్లు, ఎత్తు 60 మీటర్లు, 6.5 టిఎంసిల సామర్థ్యం, త్వరలో డ్రై రన్‌కు సన్నాహాలు జరుగుతున్నాయని, నెలాఖరులో మొదటి పంపు ప్రారంభం అవుతుందన్నారు. 24 నెలల రికార్డు సమయంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని, 1299 మంది ముంపు బాధితులను గుర్తించి రూ. 205కోట్ల నష్టపరిహారం అందజేసినట్లు తెలిపారు. వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 15.23 కిలో మీటర్లు, లక్షా 39వేలా ఎకరాల ఆయకట్టు, 145 మెగా వాట్ల సామర్థ్యం గల 10 పంపులతో వట్టెం పంప్ హౌస్ నిర్మించినట్లు తెలిపారు. కరివెన కురుమూర్తి రాయ రిజర్వాయర్ సామర్థ్యం 19 టిఎంసిలు, ఆనకట్ట పొడవు 15 కిలో మీటర్లు, లక్షా 50 వేల ఆయకట్టు, కాల్వ పొడవు 110 కిలో మీటర్లని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 15.8 కిలో మీటర్లు, 16.03 టిఎంసిల సామర్థ్యం, 9.36 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుందని మంత్రి మంత్రి తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతుల విజయోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

'పాలమూరు-రంగారెడ్డి'కి పర్యావరణ అనుమతులు

- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11 (మనం న్యూస్) : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం పట్టుదలతో కృషి చేసిందని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉమ్మడి పాలమూరు జిల్లాపై సిఎం కేసిఆర్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. పది వేల మంది రైతులతో ఏదుల రిజర్వాయర్ దగ్గర నిర్వహించే సంబరాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు అవుతారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని, పాలమూరు-రంగారెడ్డితో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ప్రాజెక్టు అడ్డుకోవడంలో ప్రతి పక్షాలు ఎన్నో కుట్రలు చేశాయని, కేంద్రం అనేక కొర్రీలు పెట్టిందన్నారు. దశాబ్దాలుగా వివక్షకు గురైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు పాలమూరు ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ నీటిని మళ్లించి సస్యశ్యామలం చేస్తామన్నారు.

పోలీసు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11 (మనం న్యూస్) : పోలీసు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశించారు. స్థానిక పోలీసు హెడ్ క్వార్ట్స్‌లో జిల్లా ఎస్పీ పోలీసు వాహనాల పని తీరుపై శుక్రవారం పరిశీలించారు. వాహన నిర్వహణ లోటుపాట్లపై జిల్లా ఎస్పీకి జిల్లా ఎంటిఓ శ్రీనివాసులు నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పోలీసు వాహనాలు, ఒక డిసిఎం, 2మినీ బస్సులు నిరంతరంగా వివిధ ప్రజా సేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమకూర్చడంలో, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా సేవలు కొనసాగిస్తునానయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారి శ్రీనివాస్‌కు సూచించారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలు పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వెంట రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎస్.ఐలు తదితరులు ఉన్నారు.

14న 'మేరా భారత్' సామూహిక ప్రతిజ్ఞ

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14న 'మేరా భారత్' పేరుతో సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిందని జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవింద రాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్నీ విద్యా సంస్థల్లో 14న ఉదయం 9 గంటల నుండి 10 గంటల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఇఓ సూచించారు. ముప్పన్నెల జాతీయ పతాకంలోని అశోక ధర్మ చక్రంలో ఉండే 24 రేఖల్లో ఒకో రేఖ ఒక నైతిక విలువలు ప్రేమ, ధైర్యం, సహనం, శాంతి, కరుణ, మంచి, విశ్వాసం, హుందాతనం, సంయమనం, లాభాపేక్ష లేకపోవడం, త్యాగనిరతి, నిజాయితీ, కచ్చితత్వం, న్యాయం, దయ తదితర గుణాలను ఆ రేఖలు బోధిస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు ఆచరించి దేశ భక్తి సమాజంపై ప్రేత కలిగి ఉండాలనేది దాని ప్రధాన సారాంశమని డిఇఓ తెలిపారు.

ఆర్మూర్‌లో కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ధర్నా

ఆర్మూర్ ఆగస్టు 11, (మనం న్యూస్): అయ్యా కెసిఆర్ మేము పరీక్ష రాయలేము మమ్మల్ని పర్మినెంట్ చేయండి అని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సిఎం కెసిఆర్‌ను వేడుకున్నారు. ఆర్మూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రోజు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం అధ్యక్షురాలు గంగా జమున మాట్లాడుతూ దాదాపుగా 25 సంవత్సరాలుగా సర్వీసులో చేరి ఇప్పుడు పరీక్షలు రాసే పరిస్థితులలో లేమన్నారు. కరోనా సమయంలో, క్లిష్ట పరిస్థితులలో తాము చేసిన సేవలను గుర్తించి అప్పుడు మమ్మల్ని అభినందించిన ముఖ్యమంత్రి ఇప్పుడు మమ్మల్ని పరీక్షలు రాసి పర్మినెంట్ చేస్తామనడం తగదన్నారు. చాలీచాలని జీతాలతో మా జీవితాలను గడుపుతున్నామని అన్నారు.ఇప్పటికైనా పరీక్ష విధానం రద్దు చేసి మమ్మల్ని కాంటాక్ట్ ఏఎన్ఎంల నుండి రెగ్యులరైజ్ చేస్తూ పర్మినెంట్ ఉద్యోగాలను మాకు ఇవ్వాలని మిమ్మల్ని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల అధ్యక్షురాలు గంగా జమున, ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, సెక్రటరీ శ్యామల, విజయలక్ష్మి, అమృత, రాజవ్వ, రోజులిన్, వీణ, రజిత, గిరిజ, స్వప్న, గోదావరి, విజయలక్ష్మి, ఆర్మూర్ డివిజన్ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పండ్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

- స్టాల్స్ ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించి మాట్లాడారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్ల బాధ్యతను అధికారులకు అప్పగించారు. ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా బందో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలపై స్టాల్స్ ఏర్పాట్ల ప్రదర్శణ ఆకర్షణీయంగా ఉండాలని సూచించారు. స్టాల్స్ పర్యవేక్షణ బాధ్యతలు ఆర్డీఓకు అప్పగించారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేఆయలని డిపిఆర్వో, ఈడిస్ట్రిక్ మేనేజర్‌లను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యత జిల్లా విద్యాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఒక కమిటీగా వ్యవహరించి పర్యవేక్షించాలని కళాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు, విద్యార్థులకు, ప్రజానీకానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఎస్ తిరుపతిరావు, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ ఆనంద్ రెడ్డితో పాటు డిఆర్‌డిఓ, డిపిఓ, వ్యవసాయ శాఖ, ఫైర్ స్టేషన్, సంక్షేమ, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఏవైనా అభ్యంతరాలుంటే చెప్పాలి

- కేజిబివి ఉద్యోగాల అభ్యర్థులకు డిఇఓ సూచన

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : కేజిబివి ఉద్యోగాల అభ్యర్థులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేడు మధ్యాహ్నం 1గంటలోపు చెప్పాలని డిఇఓ గోవింద రాజులు సూచించారు. కేజిబివిల్లో టీచింగ్ ఉద్యోగాల ఫలితాల ఆధారంగా డిఇఓ శుక్రవారం సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేశారు. అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే డిఇఓ కార్యాలయంలో తెలపాలని అన్నారు. కేజిబివిల్లో ఉద్యోగాల రాత పరీక్షల ఫలితాలను రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు గురువారం విడుదల చేశారని, ఫలితాలను అధికారిక వెబ్‌సైట్లో పొందుపరిచారని తెలిపారు. సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలోని వివిధ కేజీబీవిల్లో ఖాళీగా ఉన్న 44 టీచింగ్ పోస్టులకు గానూ మెరిట్ జాబితా నుండి ఖాళీలకు అనుగుణంగా 1:3 నిష్పత్తిలో 132 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేశామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేసి ఎంపికైన విషయం అభ్యర్థులకు తెలియజేస్తామని డిఇఓ చెప్పారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌లో జిసిడిఓ సూర్య చైతన్య, నోడల్ అధికారి కురుమయ్య, ఏసి రాజశేఖర్ రావు, కో-ఆర్డినేటర్లు నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్, డిఎస్ఓ కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజు, పర్యవేక్షకులు సుజాత, రవి యాదవ్, శైలజ, ఎస్‌పిసి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరి ఈశ్వరమ్మకు చిన్నారెడ్డి సంతాపం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : గోపాల్‌పేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఉప్పరి ఈశ్వరమ్మ మృతిని తెలుసుకున్న మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణా ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈశ్మరమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గోపాల్‌పేట బ్లాక్ అధ్యక్షుడు పర్వతాలు యాదవ్, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రోహిత్, గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, చెన్నారం గ్రామ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి శాంతయ్య, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రాంచందర్, మోయిన్, భీరయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని 21వ. వార్డు నందిమల్ల గడ్డకు చెందిన నందిమల్ల లక్ష్మీదేవమ్మ మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి దహన సంస్కారాల కోసం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. లక్ష్మీదేవమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. చిన్నారెడ్డి వెంట గంధం చిట్టెమ్మ, మీడియా కో-ఆర్డినేటర్ డి వెంకటేష్, నాగార్జున తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11 (మనం న్యూస్) : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని, అందుకు అవలంభించాల్సిన విధి విధానాలను వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీ కృష్ణ అధ్యక్షతన శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన పి.వి మోహన్, వనపర్తి నియోజకవర్గ నేత తూడి మేఘారెడ్డిలు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగు పడతాయని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించేలా కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శులు డాక్టర్ చిన్నారెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, టిపిసిసి సెక్రటరీ అభిలాష్ రావు, వనపర్తి డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, గద్వాల డిసిసి ప్రెసిడెంట్ పటేల్ ప్రభాకర్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ నాయకులు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ. 20వేల సిఎం సహాయనిధి చెక్కు అందజేత

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాచాల శ్రీనివాసుకు మంజూరైన రూ. 20వేల సిఎం సహాయ నిధి చెక్కును మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఆపదలో ఆదుకున్న మంత్రి నిరంజన్ రెడ్డికి రాచాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగానంద రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 11, (మనం న్యూస్) : పట్టణంలోని 8వ. వార్డుకు శ్రీనివాసపురంకు చెందిన నాగేంద్రం ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎంపిపి కిచ్చారెడ్డి, నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి తక్షణ సాయంగా భార్య బాలమ్మకు శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సహాయం అందించిన కిచ్చారెడ్డి, మేఘారెడ్డిలకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఎంఆర్ గ్రూపు సభ్యులు, నాయకులు ఉమ్మల రాములు, పోలికల బాలస్వామి, ఉమ్మల శాంతన్న, శంకర్ నాయక్, గుజ్జుల నరసింహ, సాయి నాయక్ ఉన్నారు.

14 వరకు గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ

బోధన్, ఆగస్టు 11, (మనం న్యూస్): గృహ లక్ష్మీ పథకం దరఖాస్తుకు ప్రభుత్వం కేవలం మూడు రోజులే గడువు ఇచ్చిన సంగతి అందరికి తెలిసిందే. అతి తక్కువ సమయం ఉండడం వలన నియోజక వర్గంలో చాలా మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే షకీల్ అర్హులందరికి లబ్ధి చేకూర్చేలా ప్రత్యేక చొరవ తీసుకొని దరఖాస్తు చేయని వారి కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసారు. దరఖాస్తు చేయని వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 14 వరకు దరఖాస్తులు అందచేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే షకీల్ అమెర్ సూచించారు.

ఉమ్రాన్‌ను సానబెడితే.. మేలిమి వజ్రమవుతాడు : లారా

భారత యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్‌పై వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆకట్టుకొని భారత జట్టులో చోటు దక్కించుకున్న ఉమ్రాన్ మాలిక్.. ఇంకా నేర్చుకోవాల్సింది ఉందని లారా పేర్కొన్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 16వ సీజన్లో సన్‌రైజర్స్ జట్టుకు లారా హెడ్ కోచ్గా వ్యవహరించిన విషయం తెలిసిందే. వేగంతోనే ప్రపంచ స్థాయి బ్యాటర్లను బోల్తా కొట్టించలేమని.. ఆ విషయం ఉమ్రాన్ ఎంత త్వరగా నేర్చుకుంటే అతడికి అంత ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని లారా పేర్కొన్నాడు.

'కేవలం బంతి వేగంగా వేస్తే సరిపోదు. ప్రపంచంలో బెస్ట్ ప్లేయర్లు ఎవరూ వేగంతో ఇబ్బంది పడలేదు. ఈ విషయం ఉమ్రాన్ ఎంత త్వరగా నేర్చుకుంటే అతత మంచింది. ఉమ్రాన్లో టాలెంట్కు కొదవ లేదు. సరైన దిశానిర్దేశం చేస్తే అతడు అద్భుతాలు సృష్టించగలడు. కేవలం వేగంగా బౌలింగ్ చేస్తే సరిపోదు. దాంతో పాటు అదనంగా ఏదైనా చేయగలగాలి అప్పుడే వికెట్లు దక్కుతాయి. మ్యాచ్ పరిస్థితిని అంచన వేస్తూ.. జట్టుకు ఏం కావాలో తెలుసుకొని బౌలింగ్లో వేరియేషన్స్ కనబర్చినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయి' అని లారా అన్నాడు.

స్టెయిన్‌తో శిక్షణ ఇప్పిస్తే..

దక్షిణాఫ్రికా గ్రేట్ పేసర్ డెల్ స్టెయిన్‌తో ఉమ్రాన్కు శిక్షణ ఇప్పిస్తే.. భారత జట్టుకు ఎంతో మేలు జరుగుతుందని లారా అభిప్రాయపడ్డాడు. గతంలో వసీం అక్రమ్, మాల్కం మార్షల్, మైఖేల్ హోల్డింగ్ వంటి వాళ్లు ఆరంభంలో పేస్తో ప్రత్యర్థులను బెంబేలెత్తించినా.. ఆ తర్వాతి

కాలంలో వేరియేషన్స్ కనబర్చారని లారా గుర్తు చేసుకున్నాడు. వాళ్లలాగే సుదీర్ఘ కాలం కొనసాగ గల సత్తా ఉమ్రాన్లో ఉందని.. అతడికి సరైన మార్గనిర్దేశకత్వం అవసరమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న ఉమ్రాన్.. నిలకడగా జాతీయ జట్టులో చోటు దక్కించుకోలేక ఇబ్బంది పడుతున్నాడు.

ఐర్లాండ్ సిరీస్‌కు లక్ష్మణ్ దూరం.. కోచ్ బాధ్యతలు ఎవరికి..?

ఐర్లాండ్‌తో సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్. జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని ఈ మూడు టీ20ల సిరీస్కు వీవీఎస్ లక్ష్మణ్ వెళ్లడం లేదు. ఈ విషయాన్ని నేషనల్ క్రికెట్ అకాడమీ వెల్లడించింది. దాంతో, అతడి స్థానంలో ఎవరు వెళ్లనున్నారు? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు సహాయక సిబ్బందిలో కొందరు అమెరికా పర్యటనలో ఉన్నారు. దాంతో, ద్రవిడ్ గైర్హాజరీలో లక్ష్మణ్ విండీస్ సిరీస్‌కు కోచ్‌గా వ్యవహరిస్తారనే వార్తలు వినిపించాయి. లక్ష్మణ్ బదులు సితాన్షు కొటక్, సాయిరాజ్ బహతులేలు మిగతా సహాయక సిబ్బందితో ఐర్లాండ్కు వెళ్లే అవకాశం ఉంది. ఆగస్టు 15న భారత జట్టు డబ్లిన్కు బయలే దేరనుంది. ఆగస్టు 18వ తేదీన తొలి టీ20 మ్యాచ్ జరుగనుంది. 20న రెండో, 23వ తేదీన మూడో మ్యాచ్లో ఇరుజట్లు తలపడనున్నాయి. వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా ఈ సిరీస్తో అంతర్జాతీయ క్రికెట్లో పునరాగమనం చేయనున్నాడు. ఆసియా కప్, వన్డే వరల్ కప్ టోర్నీల్లో కీలకమైన ఈ యార్కర్ కింగ్ ఈ పర్యటనలో ఏ మేరకు రాణిస్తాడు? అనే దానిపై అందరి కళ్లు నిలిచాయి.

ఇన్స్టాగ్రామ్‌ను ముంచెత్తిన రొనాల్డో..

60 కోట్లమంది ఫాలోవర్స్‌తో రికార్డు

క్రిస్టియానో రొనాల్డో.. ఈ పేరు వింటే ఫుట్బాల్ అభిమానులకు పూనకలే! అంతలా ఫుట్‌బాల్ చెరగని ముద్ర వేసిన రొనాల్డో రికార్డుల మీద రికార్డులు తిరుగరాస్తూనే ఉన్నాడు. ఇప్పటికే లెక్కలు మిక్కిలి రికార్డులను తన పేరిట లిఖించుకున్న ఈ పోర్చుగల్ స్టార్ తాజాగా మరో ఘనత ఖాతాలో వేసుకున్నాడు. ఇన్స్టాగ్రామ్‌లో ఏకంగా 600 మిలియన్ల ఫాలోవర్ల మార్క్ చేరుకున్నాడు. అంటే.. అతడి 60 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. దాంతో, రికార్డు స్థాయిలో ఇంతమంది అభిమానులను దక్కించుకున్న తొలి వ్యక్తిగా రొనాల్డో అరుదైన ఘనత దక్కించుకున్నాడు. అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీకి 482 మిలియన్.. అంటే 48 కోట్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ప్రపంచంలోని మేటి ఫుట్‌బాలర్ అయిన రొనాల్డో నిరుడు నవంబర్లో 500 మిలియన్ల (50 కోట్ల) ఫాలోవర్లను చేరుకున్నాడు. ఈ ఫార్వర్డ్ ప్లేయర్ స్వల్ప వ్యవధిలోనే మరో 10 కోట్ల అభిమాన గణాన్ని సంపాదించాడు. తన అద్భుత ఆటతీరుతో మైదానంలో ప్రత్యర్థులకు సింహ స్వప్నంలా నిలిచే రొనాల్డో భవిష్యత్లో మరిన్ని రికార్డులు కొల్లగొడు తాడనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు అనిపిస్తుంది.

రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలపై హైకోర్టు స్టే..

కారణం ఏంటంటే..?

భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలపై హై కోర్టు స్టే విధించింది. ఈ ఎన్నికల్లో తమకు ఓటు హక్కు కల్పించాలని హర్యానా రెజ్లింగ్ అసోసియేషన్ పిటిషన్ దాఖలు చేయడమే అందుకు కారణం. దాన్ని విచారణకు స్వీకరించిన హర్యానా, పంజాబ్ హైకోర్టు ఆగస్టు 12న జరగాల్సిన భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలపై స్టే విధించింది. దాంతో, కొత్త షెడ్యూల్ ప్రకారం నేడు జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయి.తమది గుర్తింపు పొందిన సంస్థ మాత్రమే కాకుండా భారత రెజ్లింగ్ సమాఖ్యకు అనుబంధ సంస్థ కూడా అని హర్యానా రెజ్లింగ్ ఆసోసియేషన్ తరపు న్యాయవాది రవిందర్ మాలిక్ ఆ పిటిషన్లో పేర్కొన్నారు.

హిమాలయాల్లో సందడి చేస్తున్న రజనీకాంత్..

సూపర్‌స్టార్ రజనీకాంత్‌లోఆధ్యాత్మిక భావాలు చాలా ఎక్కువనే విషయం అందరికి తెలిసిందే. మానసిక ప్రశాంతత కోసం ఆయన ప్రతీ ఏటా హిమాలయాలను సందర్శిస్తారు. కరోనా వల్ల గత నాలుగు సంవత్సరాలు హిమాలయాలకు దూరంగా ఉన్న రజనీ తన తాజా సినిమా జైలర్ విడుదలకు ముందు హిమాలయాలకు వెళ్లారు. సూపర్ స్టార్ రజనీ కాంత్ ప్రధాన పాత్రలో తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్కుమార్ తెరకెక్కించిన తాజా చిత్రం జైలర్. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పాజిటీవ్ రెస్పాన్స్తో దూసుకుపోతుంది. అన్నాత్తే వంటి భారీ డిజాస్టార్ తర్వాత అటు రజనీకాంత్, బీస్ట్ ప్లాఫ్ తర్వాత ఇటు నెల్సన్ ఇద్దరు మాస్ కంబ్యాక్ ఇచ్చారని నెటిజెన్లు తెలుపుతున్నారు. ఇక తన సినిమాల విడుదలకు ముందు రజనీ హిమాలయా యాత్రకు వెళతాడన్న సంగతి తెలిసిందే. కరోనా వల్ల గత నాలుగు సంవత్సరాలు హిమాలయాలకు దూరంగా ఉన్న రజనీ జైలర్ విడుదలకు ముందు హిమాలయాలకు వెళ్లారు. తన స్నేహితులతో కలిసి రజనీ హిమాలయాలకు వెళ్లగా.. వంతెనపై తన స్నేహితులతో కలిసి ఫోటోలు దిగాడు. తెల్లటి కుర్తా, పైజామా ధరించి, నుదుటిపై బొట్టు పెట్టుకుని రజనీ ఉన్నాడు. దీనికి సంబం, దించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సమంతకు అరుదైన గౌరవం..

వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పరేడ్‌కు ఆహ్వానం

ఏడాది పాటు సినిమాలకు సెలవులు పెట్టి హాలీడే వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తుంది చెన్నై సొగసరి సమంత. ఓ వైపు మయోసైటిస్ వ్యాధికి సంబంధించిన చికిత్స తీసుకుంటూనే మరోవైపు స్నేహితులతో కలిసి సందడి చేస్తుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీకి ఓ అరుదైన గౌరవం దక్కింది. న్యూయార్క్లో జరుగుతున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సమంత పాల్గొన బోతుందట. వరల్ లార్జెస్ట్ ఇండియా డే పరేడ్‌లో పాల్గొనే గొప్ప ఆహ్వానం సమంతకు దక్కింది. సమంతతో పాటు నటుడు రవికిషన్, నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్లకు కూడా ఆహ్వానం అందిందట. గతంలో ఈ కార్యక్రమానికి అభిషేక్ బచ్చన్ రానా, అల్లు అర్జున్, అర్జున్ రాంపాల్, సన్నీ డియోల్, రవీనా టాండన్, తమన్నాలు హాజరయ్యారు.ఇక సామ్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఈ బ్యూటీ నటించిన ఖుషీ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు శివ నిర్వాణ దర్శకుడు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, పాటలు సినిమాపై ఓ రేంజ్లో హైప్ క్రియేట్ క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 1న గ్రాండ్ లెవల్లో ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. దీనితో పాటుగా వరుణ్ ధావన్‌తో కలిసి నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్లో సామ్ కాప్‌గా కనిపించనుంది.

సినీ నటి జయప్రదకు ఆర్నెళ్లు జైలు శిక్ష

సినీ నటి, మాజీ ఎంపీ జయప్రదకు చెన్నై కోర్టు షాకిచ్చింది. తమిళనాడులోని ఎగ్మోర్ కోర్టు జయప్రదకు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. చెన్నైకి చెందిన రామ్ కుమార్, రాజబాబుతో కలిసి జయప్రద అన్నారోడ్డులో ఓ సినిమా థియేటర్ను నడిపించింది. కాగా ఈ సినిమా థియేటర్లో పని చేసే కార్మికులు నుంచి వసూలు చేసిన ఈఎస్ఐ మొత్తాన్ని చెల్లించలేదని కార్మిక భీమా కార్పొరేషన్ కోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. జయప్రదతో పాటుగా మరో ముగ్గురికి ఎగ్మోర్ కోర్టు ఆర్నెళ్లు జైలు శిక్ష విధిస్తూ.. ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున జరిమానా వేసింది. ఎనభై, తొంభై దశకాల్లో జయప్రద ఓ సంచలనం.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.